www.prajanaava.in

Telugu Daily

ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల రూ.5.00

Published from: **Hyderabad, Rangareddy, Karimnagar** Circulated to: **Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad**

హైదరాబాద్ | సంపుటి 01 | సంచిక: 59 | మంగళవారం | 6 అక్టోబర్, 2026

రేవంత్ సర్కార్ కుట్రలు

- వారసత్వ కట్టడాలను కూల్చేసే పన్నాగం
- బొగ్గు గని ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలి
- లేదంటే పెద్దఎత్తున ఉద్యమిస్తాం: కేటీఆర్

7

వైద్యశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

- ఆప్టోజెనెటిక్స్ పరిశోధనలకు కార్ల్ డీసెరోత్, పీటర్ హెగెమాన్, జార్జ్ నాజెల్ ఎంపిక
- మెదడులోని నాడీకణాల కార్యకలాపాలపై కీలక అధ్యయనానికి గుర్తింపు

2

ఈ ఏడాది నోబెల్ పురస్కారాల ప్రకటన వైద్య శాస్త్ర విభాగంతో ప్రారంభమైంది. మెదడులోని నాడీకణాల కార్యకలాపాలను కాంతి సాయంతో నియంత్రించే ఆప్టోజెనెటిక్స్ విధానాన్ని అభివృద్ధి చేసి, దాని ప్రాముఖ్యతను చాటినందుకు ముగ్గురు శాస్త్రవేత్తలకు వైద్య శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. అమెరికాకు చెందిన కార్ల్ డీసెరోత్, జర్మనీకి చెందిన పీటర్ హెగెమాన్, జార్జ్ నాజెల్ ఈ పురస్కారానికి ఎంపికయ్యారు.

మేం అనుమతివ్వలేదు!

ఫారం-6 మార్పు ఎవరు చేశారో తెలుసుకుంటాం

- రికార్డులు చూశాకే పూర్తిస్థాయి విచారణ
- ఫారం–6 మార్పులపై సుప్రీం కీలక వ్యాఖ్యలు
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నిర్ణయాలపై పిటిషన్లు
- కేంద్రం, ఈసీకి నోటీసులు జారీ చేసిన అత్యున్నత న్యాయస్థానం
- వారంలో సమాధానం ఇవ్వాలని ఆదేశం
- 'సర్' కోసం అదనపు డిక్లరేషన్ మాత్రమే చేర్చాం
- ఫామ్–6ను సవరించలేదని స్పష్టం

న్యూఢిల్లీ: కొత్త ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఉపయోగించే ఫారం–6లో చేసిన మార్పులపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సవరించిన ఫారం–6కు తాము అనుమతి ఇవ్వలేదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. ఈ వ్యవహారాన్ని పూర్తిగా పరిశీలిస్తామని చెప్పారు. ఫారం–6లో అసలు మార్పు జరిగిందా? జరిగితే ఎవరు చేశారు? అనే విషయాలను తేల్చాల్సి ఉందని కోర్టు తెలిపింది. దీనికి సంబంధించిన రికార్డులు తమ ముందుకు వచ్చిన తర్వాతే అంశాన్ని లోతుగా పరిశీలిస్తామని సీజేఐ చెప్పారు. 'సవరించిన ఫారం–6ను మేం ఆమోదించలేదు. ఇది స్పష్టం' అని జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. అయితే ఫారం–6ను సవరించలేదని ఎన్నికల సంఘం చెబుతోంది. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (సర్) కోసం కొత్త ఓటర్లకు అదనపు డిక్లరేషన్ మాత్రమే జత చేశామని వివరిస్తోంది. ఈ అదనపు ప్రకటనను జులైలో చేర్చారు. ఇందులో తల్లిదండ్రులు లేదా తాత, అమ్మమ్మల పాత ఓటరు జాబితా వివరాలను అనుసంధానించాల్సి ఉంటుంది. ఫారం–6 రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్–1960లో భాగం. ఈ నిబంధనల్లో మార్పులు తరువాయి 2లో..

బోగస్ ఫారం-7పై కఠిన చర్యలు

- ఓట్ల తొలగింపునకు తప్పుడు దరఖాస్తులు సమర్పిస్తే కేసులు
- కలెక్టర్లు, జీహెచ్ఎంసీ కమిషనర్‌కు సీఈవో ఆదేశాలు
- ప్రీ–ఫిల్డ్ ఫారం–7లపై ఫిర్యాదులు
- రాష్ట్రంలో ఇప్పటివరకు 29వేలకు పైగా తొలగింపు దరఖాస్తులు

ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపునకు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం లేదా బోగస్ ఫారం–7లను సమర్పిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సీఈవో సుదర్శన్‌రెడ్డి జిల్లా కలెక్టర్లు, జీహెచ్ఎంసీ కమిషనర్‌ను ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో ముందుగానే వివరాలు ముద్రించిన ఫారం–7లను పెద్ద సంఖ్యలో సమర్పిస్తున్నట్లు సమాచారం అందుతోందని ఆయన తెలిపారు. ప్రతి ఫారం–7ను క్షుణ్ణంగా పరిశీలించి, విచారణ అనంతరమే ఓటు తొలగింపు ప్రక్రియ చేపట్టాలని స్పష్టం చేశారు.

2

సింగరేణి కార్మికుల సమస్యలు

రెండు నెలల్లో పరిష్కరించాలి

లేదంటే ఆమరణ నిరాహార దీక్ష చేస్తా

- మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న వారి వారసులందరికీ ఉద్యోగాలివ్వాలి
- లాభాల్లో కార్మికులకు 35శాతం వాటా చెల్లించాలి
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత
- హెచ్ఎంఎస్, టీఆర్ఎస్ నాయకులతో కలిసి సింగరేణి భవన్ ముట్టడి, ధర్నా

ప్రజానావ, హైదరాబాద్: రెండు నెలల్లోగా సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకుంటే హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న కార్మికులను అన్ ఫిట్ చేయడంతో పాటు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హెచ్ఎంఎస్, తెలంగాణ రక్షణ సేన నాయకులతో కలిసి సోమవారం లక్డీకాపూల్ లోని సింగరేణి భవన్‌ను ముట్టడించారు. గంటకు పైగా నడి ఎండలో రోడ్డుపై బైఠాయించి కార్మికుల కోసం ఆందోళన చేపట్టారు. సింగరేణి యాజమాన్యం దిగివచ్చి తమతో చర్చలు జరిపే వరకు అక్కడి నుంచి కదిలే ది లేదని భీష్మించుకొని కూర్చున్నారు. హెచ్ఎంఎస్, టీఆర్ఎస్ ఆందోళనతో సింగరేణి భవన్ ఎదుట పెద్ద ఎత్తున ట్రాఫిక్ స్తంభించింది. దీంతో సింగరేణి యాజమాన్యం తరపున అధికారులు బయటికి వచ్చి ఆందోళన చేస్తున్న కల్వకుంట్ల కవిత, హెచ్ఎంఎస్ నాయకులతో చర్చలు జరిపారు. సింగరేణి సీ అండ్ ఎండీ సెక్రటేరియట్ లో సమావేశంలో ఉన్నారని.. ఆయన ఆదేశాల మేరకు తాము చర్చలకు వచ్చామని తెలిపారు. సింగరేణి కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కవిత స్పందిస్తూ సింగరేణి యాజమాన్యానికి రెండు నెలల సమయం ఇస్తున్నామని, అప్పటివరకు పరిష్కారం కాకపోతే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, సింగరేణిలో మెడికల్ బోర్డుకు అప్లయ్ చేసుకున్న వాళ్లందరినీ అన్ ఫిట్ చేసి వాళ్ల వారసులకు ఉద్యోగాలివ్వాలని డిమాండ్ చేశారు. రెండు నెలల్లోగా ఈ ప్రక్రియ ప్రారంభం కావాలని.. లేదంటే హైదరాబాద్ లోని సింగరేణి భవన్ గేటు ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని హెచ్చరించారు. దేశానికే వెలుగులిస్తున్న సింగరేణి కార్మికుల సంక్షేమాన్ని యాజమాన్యం పట్టించుకోవడం లేదని తరువాయి 2లో..

సర్‌పై ప్రతిపక్షాలది తప్పుడు ప్రచారం

- ఇది బీజేపీ కార్యక్రమం కాదు.. ఈసీఐ చేపట్టిన ప్రక్రియ
- వలస వెళ్లిన ఓటర్ల వివరాలను సరిచేయడమే దీని ఉద్దేశం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

2

ఏసీబీ వలలో జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్

- నిర్మాణ అనుమతుల కోసం రూ.4 లక్షలు లంచం డిమాండ్
- లంచం తీసుకుంటూ పట్టుబడ్డ అధికారిణి సునీత

3

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు డెడ్‌లైన్

- రూ.లక్ష చెల్లింపునకు అక్టోబర్ 9 తుది గడువు
- ఆలోపు చెల్లించకపోతే ప్రొవిజినల్ కేటాయింపులు రద్దు
- హౌసింగ్ బోర్డు కీలక ప్రకటన

ప్రజానావ, హైదరాబాద్: హైదరాబాద్ నగర పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల టవర్లకు ప్రొవిజినల్ కేటాయింపు పొందిన లబ్ధిదారులకు తెలంగాణ హౌసింగ్ బోర్డు కీలక ప్రకటన చేసింది. లబ్ధిదారులు తమ వాటాగా చెల్లించాల్సిన రూ.లక్షను అక్టోబర్ 9లోగా చెల్లించాలని స్పష్టం చేసింది. నిర్ణీత గడువులోగా చెల్లింపులు చేయని వారి ప్రొవిజినల్ అలాట్‌మెంట్ లెటర్లను ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా రద్దు చేస్తామని హెచ్చరించింది. తెలంగాణ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్, హౌసింగ్ కమిషనర్ వి.పి.గౌతమ్ ఆదివారం ఈ వివరాలు వెల్లడించారు. హైదరాబాద్ నగర పరిధిలోని 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 5,501 మందికి ప్రొవిజినల్ అలాట్‌మెంట్ లెటర్లు జారీ చేశామని తెలిపారు. వీరిలో ఇప్పటివరకు 3,271 మంది.. అంటే 59.46 శాతం మంది మాత్రమే తమ వాటా మొత్తాన్ని చెల్లించినట్లు చెప్పారు. మిగిలిన లబ్ధిదారులు వెంటనే స్పందించి ఆన్‌లైన్‌లో చెల్లింపులు పూర్తి చేయాలని సూచించారు. అక్టోబర్ 9 తర్వాత గడువు పొడిగించే ప్రసక్తే లేదని గౌతమ్ స్పష్టం చేశారు. గడువులోగా చెల్లింపులు చేయని వారి కేటాయింపులను రద్దు చేసి, ఆ ఖాళీలను వెయిటింగ్ లిస్టులో ఉన్న అర్హులైన దరఖాస్తుదారులకు కేటాయిస్తామని తెలిపారు. సుమారు 35వేల మంది వెయిటింగ్ లిస్టులో ఉన్నారని, రాబోయే నెలల్లో లాటరీ విధానంలో కొత్త కేటాయింపులు చేపడతామని వివరించారు.

లబ్ధిదారుల్లో అయోమయం

అయితే ఆన్‌లైన్‌లో చెల్లింపులు చేయాలన్న నిబంధనపై కొంతమంది లబ్ధిదారుల్లో అయోమయం నెలకొంది. పథకం, కేటాయింపు, చెల్లింపులకు సంబంధించిన పూర్తి వివరాల కోసం తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని అధికారులు సూచించారు. సందేహాలుంటే హౌసింగ్ బోర్డు కాల్ సెంటర్ 040–24603572ను సంప్రదించాలని తెలిపారు. కేటాయింపుదారుల రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లకు వాట్సాప్ ద్వారా కూడా సమాచారం పంపిస్తున్నట్లు వెల్లడించారు.

ఒక్కో ఉద్యోగికీ రూ.1,10,250 బోనస్

- సింగరేణి కార్మికులకు దసరా, దీపావళి బొనాంజా
- బోనస్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక ప్రకటన

దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకుని సింగరేణి కార్మికులకు కేంద్రం బోనస్?ను ప్రకటించింది. ఈ మేరకు ఒక్కో ఉద్యోగికి రూ.1,10,250 చొప్పున బోనస్ ఇవ్వాలని నిర్ణయించినట్లు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, సింగరేణి భవిష్యత్తు కోసం యాజమాన్యం, కార్మికులు మరింత సమన్వయంతో పనిచేయాలని కోరారు.

2

ఓటుకు నోటు కేసులో కీలక మలుపు

- సుప్రీంకోర్టులో స్టీఫెన్‌సన్ ఇంప్లీడ్ పిటిషన్
- బాధితుడిగా వాదనలు వినాలని కోర్టుకు విజ్ఞప్తి
- రేవంత్ రెడ్డి పిటిషన్‌పై వాడీవేడీగా విచారణ

2

ప్రపంచ దౌత్యంలో కీలక శక్తిగా భారత్

- స్విట్జర్లాండ్ అధ్యక్షుడు గై పార్మెలిన్
- ఇరు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం
- 15ఏళ్లలో 100 బిలియన్ డాలర్ల స్విస్ పెట్టుబడులు.. 10 లక్షల ఉద్యోగాలు
- ఏఐ, వాణిజ్యం, పెట్టుబడుల్లో భాగస్వామ్యం మరింత విస్తరణ

2

యెమెన్‌లో మళ్లీ రణరంగం

కీలక పట్టణం తుర్బాపై హౌతీల పట్టు

- తిరిగి స్వాధీనం కోసం ప్రభుత్వ బలగాల భారీ దాడులు
- రంగంలోకి సౌదీ సంకీర్ణం

యెమెన్‌లో అంతర్యుద్ధం మరోసారి తీవ్రరూపం దాల్చింది. సౌదీ అరేబియా మద్దతు ఉన్న యెమెన్ ప్రభుత్వ బలగాలు, ఇరాన్ మద్దతున్న హౌతీ తిరుగుబాటుదారుల మధ్య పోరు ఉధృతమవుతోంది. జులైలో కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన తర్వాత ఇరుపక్షాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఈ నేపథ్యంలో హౌతీలపై భారీ సైనిక చర్య చేపట్టనున్నట్లు యెమెన్ ప్రభుత్వం ప్రకటించింది. మరోవైపు, హౌతీలు కీలకమైన తుర్బా పట్టణాన్ని తమ నియంత్రణలోకి తీసుకున్నట్లు ప్రకటించారు. తైజ్ నగరంలోకి చొచ్చుకెళ్లేందుకు హౌతీలు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో తుర్బా వ్యూహాత్మకంగా కీలక ప్రాంతంగా మారింది.

2

ప్రపంచ దౌత్యంలో కీలక శక్తిగా భారత్

• స్విట్జర్లాండ్ అధ్యక్షుడు గై పార్మెలిన్

న్యూఢిల్లీ: అంతర్జాతీయ దౌత్య రంగంలో భారత్ కీలక శక్తిగా ఎదుగుతోందని స్విట్జర్లాండ్ అధ్యక్షుడు గై పార్మెలిన్ ప్రశంసించారు. ప్రపంచ పాలన, సాంకేతిక రంగాల్లోనూ భారత్ ముఖ్య పాత్ర పోషిస్తోందని కొనియాడారు. మూడు రోజుల అధికారిక పర్యటనకు భారత్ వచ్చిన పార్మెలిన్ సోమవారం ప్రధాని నరేంద్ర మోదీతో న్యూఢిల్లీలో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ప్రపంచం రాజకీయ, భౌగోళిక విభజనలను ఎదుర్కొంటున్న సమయంలో భారత్ వంటి దేశాలతో భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన అన్నారు. 2026 ఫిబ్రవరిలో న్యూఢిల్లీలో నిర్వహించిన 'ఏఐ ఇంపాక్ట్ సమిట్ 2026' విజయవంతమైందని పార్మెలిన్ ప్రశంసించారు. అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాతినిధ్యాన్ని పెంచడంలో భారత్ నాయకత్వం చూపిందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రయోజనాలు కొన్ని దేశాలు, సంస్థలకే పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా అందరికీ అందాలని పేర్కొన్నారు. ఏఐ పరిశోధనలకు ప్రాధాన్యమిస్తూ సమాన అవకాశాల కోసం స్విట్జర్లాండ్ కృషి చేస్తుందని తెలిపారు. 2027 జూన్‌లో జెనీవాలో నిర్వహించనున్న గ్లోబల్ ఏఐ సమిట్‌లో భారత్‌ను కీలక భాగస్వామిగా పరిగణిస్తున్నామని చెప్పారు. న్యూఢిల్లీ డిక్లరేషన్ ఆన్ ఏఐ ఇంపాక్ట్ మార్గదర్శకాల ఆధారంగా ముందుకు సాగుతామని వెల్లడించారు.

ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ఆర్థిక రోడ్‌మ్యాప్

భారత్–స్విట్జర్లాండ్ ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు రాబోయే 15ఏళ్లలో భారత్‌లో 100 బిలియన్ డాలర్ల స్విస్ పెట్టుబడులు, 10 లక్షల ప్రత్యక్ష ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ఆర్థిక రోడ్‌మ్యాప్ రూపొందించినట్లు మోదీ తెలిపారు. స్విట్జర్లాండ్‌లో భారతీయ వ్యవసాయ, ఫార్మా, వస్త్ర, ఇంజినీరింగ్ ఉత్పత్తులకు మార్కెట్ అవకాశాలను పెంచడంతో పాటు బయోటెక్, లైఫ్ సైన్సెస్, బ్యాంకింగ్, బీమా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో స్విస్ పెట్టుబడులను ఆకర్షించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. భారత్, యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ (ఈఎఫ్‌టీఏ) మధ్య కుదిరిన వాణిజ్య, ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలకు మరింత ఊతమిస్తుందని ఇరువురు నేతలు అన్నారు. ఒప్పందం అమల్లోకి వచ్చిన తర్వాత స్విస్ కంపెనీల నుంచి భారత్‌పై ఆసక్తి పెరిగిందని పార్మెలిన్ తెలిపారు. రవాణా, లాజిస్టిక్స్, ఆర్థిక సేవలు, ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో స్విస్ కంపెనీలు ఇప్పటికే భారత్‌లో పెట్టుబడులు పెట్టాయని చెప్పారు.

విద్యార్థులు, యువతకు కొత్త అవకాశాలు

ప్రజల మధ్య సంబంధాలే ఇరు దేశాల భాగస్వామ్యానికి ప్రధాన బలమని మోదీ అన్నారు. ఈ పర్యటనలో కుదిరిన మైగ్రేషన్ అండ్ మొబిలిటీ పార్ట్‌నర్‌షిప్ అగ్రిమెంట్, యంగ్ ప్రొఫెషనల్స్ అగ్రిమెంట్‌లతో స్విట్జర్లాండ్‌లో భారతీయ విద్యార్థులు, పరిశోధకులు, యువ నిపుణులకు కొత్త అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలు, చట్ట బద్ధ పాలన, సంప్రదింపులు, దౌత్యంపై భారత్, స్విట్జర్లాండ్‌కు ఒకే విధమైన నిబద్ధత ఉందని మోదీ పేర్కొన్నారు. ప్రపంచ శాంతి, స్థిరత్వం కోసం ఇరు దేశాలు కలిసి పనిచేస్తాయని చెప్పారు. ఉక్రెయిన్, పశ్చిమాసియా సహా వివిధ ప్రాంతాల్లో శాంతి ప్రయత్నాలకు భారత్ మద్దతు ఇస్తోందన్నారు. అవసరమన్న విషయంలో ఇరు దేశాలు ఏకాభిప్రాయంతో ఉన్నాయని తెలిపారు. భారత్–స్విట్జర్లాండ్ స్నేహం శతాబ్దాల నాటిదని పేర్కొంటూ, ద్వైపాక్షిక సంబంధాలపై పార్మెలిన్ నిబద్ధతను మోదీ ప్రశంసించారు.

ఓటుకు నోటు కేసులో కీలక మలుపు

ప్రజానావ, హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన 2015 నాటి ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన ఫిర్యాదుదారు, నామినేటెడ్ మాజీ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన వాదనలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరుతూ ఆయన సర్వోన్నత న్యాయస్థానంలో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా అదనపు వాదనలు వినిపించేందుకు తనకు అవకాశం కల్పించాలని స్టీఫెన్‌సన్ తన పిటిషన్‌లో కోరారు. ప్రధాన ఫిర్యాదుదారుగా తన వాదనలను వినడం నిష్పక్షపాత విచారణకు అత్యంత కీలకమని ఆయన తరపు న్యాయవాది కోర్టుకు నివేదించారు. ఈ ఇంప్లీడ్ పిటిషన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంటూ, తదుపరి విచారణను వాయిదా వేసింది. 2015 జూన్‌లో జరిగిన తెలంగాణ శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఈ ఉదంతం వెలుగులోకి వచ్చింది. టీడీపీ అభ్యర్థికి అనుకూలంగా ఓటు వేసేందుకు అప్పటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి (ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి) రూ. 50 లక్షలు అడ్వాన్స్‌గా ఇచ్చేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసి రేవంత్ రెడ్డి సహా ముగ్గురిని అరెస్ట్ చేయడంతో పాటు నగదును స్వాధీనం చేసుకుంది. ఈ కేసులో ఆడియో, వీడియో రికార్డింగులను కీలక ఆధారాలుగా పేర్కొన్నారు. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ రేవంత్ రెడ్డి ఇప్పటికే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ క్వాష్ పిటిషన్‌పై విచారణ జరుగుతున్న తరుణంలో స్టీఫెన్‌సన్ ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. తాజా పరిణామాలతో ఈ కేసు మరోసారి చర్చనీయాంశంగా మారింది. తదుపరి విచారణలో ధర్మాసనం ఎలాంటి నిర్ణయం తీసుకోనుందోనన్న ఉత్కంఠ నెలకొంది.

వైద్య శాస్త్రంలో ముగ్గురికి నోబెల్

న్యూఢిల్లీ: ఈ ఏడాది నోబెల్ పురస్కారాల ప్రకటన వైద్య శాస్త్ర విభాగంతో ప్రారంభమైంది. మెదడులోని నాడీకణాల కార్యకలాపాలను కాంతి సాయంతో నియంత్రించే ఆప్టోజెనెటిక్స్ విధానాన్ని అభివృద్ధి చేసి, దాని ప్రాముఖ్యతను చాటినందుకు ముగ్గురు శాస్త్రవేత్తలకు వైద్య శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. అమెరికాకు చెందిన కార్ల్ డీసెరోత్, జర్మనీకి చెందిన పీటర్ హెగెమాన్, జార్జ్ నాజెల్ ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. మెదడులోని నాడీకణాలు ఎప్పుడు క్రియాశీలంగా మారుతాయి, ఎప్పుడు నిశ్చలమవుతాయి అనే అంశాలపై పరిశోధనలు చేసిన ఈ శాస్త్రవేత్తలు 'లైట్–గేటెడ్ అయాన్ ఛానల్స్'పై కీలక అధ్యయనాలు నిర్వహించారు. వీటి ఆధారంగా అభివృద్ధి చేసిన ఆప్టోజెనెటిక్స్ విధానం ద్వారా కాంతిని ఉపయోగించి నిర్దిష్ట నాడీకణాల కార్యకలాపాలను నియంత్రించే అవకాశం ఏర్పడింది. మెదడు పనితీరు, నాడీ సంబంధిత వ్యాధులపై పరిశోధనలకు ఈ సాంకేతికత ఎంతో ఉపయోగపడుతోంది. నోబెల్ కమిటీ ప్రకారం.. డీసెరోత్ అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో, హెగెమాన్ బెర్లిన్‌లోని హంబోల్ట్ విశ్వవిద్యాలయంలో, నాజెల్ జర్మనీలోని వుర్జ్‌బర్గ్ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నారు. మెదడులోని సంక్లిష్ట ప్రక్రియలను అర్థం చేసుకోవడానికి ఈ విధానాన్ని ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పరిశోధనాశాలల్లో విస్తృతంగా ఉపయోగిస్తున్నట్లు కమిటీ పేర్కొంది. స్టాక్‌హోమ్‌లోని కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్‌లో సోమవారం ఈ పురస్కారాన్ని ప్రకటించారు. ముగ్గురు విజేతలతోనూ ఫోన్‌లో మాట్లాడినట్లు వైద్య విభాగం నోబెల్ కమిటీ కార్యదర్శి థామస్ పెర్ల్‌మాన్ తెలిపారు. నోబెల్ బహుమతి కింద మొత్తం 12 మిలియన్ స్వీడిష్ క్రోనార్లు (సుమారు 1.2 మిలియన్ డాలర్లు) అందజేయనున్నారు. ఈ మొత్తాన్ని ముగ్గురికి సమానంగా పంచనున్నారు. మంగళవారం భౌతిక శాస్త్రం, బుధవారం రసాయన శాస్త్రం, గురువారం సాహిత్య విభాగాల్లో నోబెల్ విజేతలను ప్రకటించనున్నారు. శుక్రవారం శాంతి బహుమతి, 12న అర్థశాస్త్రంలో నోబెల్ స్మారక బహుమతిని ప్రకటిస్తారు. విజేతలకు డిసెంబర్ 10న పురస్కారాలను ప్రదానం చేస్తారు.

919 ఆసుపత్రుల్లో ఉద్యోగులకు నగదు రహిత వైద్యం

• 'న్యూ ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్'లో 15,395 చికిత్సలకు రూ.104.63 కోట్ల అనుమతులు

• నెలకు రూ.88 కోట్ల నిధులు.. మరో 25 వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు

ప్రజానావ, హైదరాబాద్: ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్‌దారులు, వారి కుటుంబ సభ్యుల కోసం అమలు చేస్తున్న 'న్యూ ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్' (ఎన్ఈహెచ్ఎస్) కింద వైద్య సేవలు విస్తరిస్తున్నాయి. ఈ పథకాన్ని నిర్వహిస్తున్న ఎంప్లాయీ హెల్త్ కేర్ ట్రస్ట్ (ఈహెచ్‌సీటీ) ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక ప్రకారం ప్రస్తుతం 919 ఆసుపత్రుల్లో లబ్ధిదారులకు నగదు రహిత వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. జులై 17న పథకం ప్రారంభమైనప్పటి నుంచి 15,395 చికిత్సలకు రూ.104.63 కోట్ల విలువైన ముందస్తు అనుమతులు మంజూరు చేసినట్లు ట్రస్ట్ వెల్లడించింది. పథకంలో నమోదైన 919 ఆసుపత్రుల్లో 778 ప్రైవేటు, 141 ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నాయి. సెప్టెంబర్ 1 నుంచి పోలీసు శాఖ ఉద్యోగులను కూడా ఈ పథకంలో చేర్చారు. ఉద్యోగులు, పింఛన్‌దారుల నుంచి వసూలు చేసే చందాల ద్వారా నెలకు సుమారు రూ.44 కోట్లు సమకూరుతుండగా, ప్రభుత్వం మరో రూ.44 కోట్లను సమకూరుస్తోంది. దీంతో ఈహెచ్ఎస్ కోసం ప్రతి నెలా మొత్తం రూ.88 కోట్ల నిధులు అందుబాటులో ఉంటున్నాయి.

ఇన్, ఔట్ పేషెంట్ సేవలు

ఎన్ఈహెచ్ఎస్ కింద ఇన్‌పేషెంట్‌తో పాటు ఔట్ పేషెంట్ సేవలు కూడా అందిస్తున్నారు. వెల్‌నెస్ సెంటర్లలో వైద్యుల సంప్రదింపులు, రోగ నిర్ధారణ పరీక్షలు, మందులను నగదు రహితంగా అందించే విధానం అమల్లో ఉంది. ప్రస్తుతం 12 జిల్లాల్లో 12 వెల్‌నెస్ సెంటర్లు పనిచేస్తున్నాయి. మరో 25 కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వీటిలో 21 కేంద్రాలను వివిధ జిల్లాల్లో, నాలుగు కేంద్రాలను హైదరాబాద్, మేడ్చల్–మల్కాజిగిరి పరిధిలో ఏర్పాటు చేయనున్నారు. ఇన్‌పేషెంట్ వైద్య సేవలకు సంబంధించి 1,816 సీజీహెచ్ఎస్ చికిత్స ప్యాకేజీలను అమలు చేస్తున్నారు. హెల్త్ కార్డులు ఇంకా జారీ కాలేదనే కారణంతో అర్హులైన ఉద్యోగులు, పింఛన్‌దారులకు వైద్య సేవలను నిరాకరించరాదని అధికారులు స్పష్టం చేశారు. సెప్టెంబర్ 28 నాటికి 12,56,962 మంది లబ్ధిదారులకు హెల్త్ కార్డులు అందుబాటులోకి వచ్చినట్లు నివేదికలో పేర్కొన్నారు. వీరిలో 7,56,210 మంది తమ కార్డులను డౌన్‌లోడ్ చేసుకున్నారు. కొత్త పథకం అమల్లోకి వచ్చిన తర్వాత పాత ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్‌కు సంబంధించిన రూ.70 కోట్ల బకాయిలను ఇటీవల విడుదల చేసినట్లు నివేదిక పేర్కొంది. ఇంకా రూ.100.52 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఇందులో ప్రైవేటు ఆసుపత్రులకు రూ.23.85 కోట్లు, ప్రభుత్వ ఆసుపత్రులకు రూ.76.67 కోట్లు చెల్లించాల్సి ఉన్నట్లు వివరించింది.

రేవంత్ సర్కార్ కుట్రలు

ప్రజానావ, హైదరాబాద్: రేవంత్ రెడ్డి సర్కార్ రాష్ట్రంలో భూములు దోచుకోవడం అయిపోయింది. ఇక భూముల లోపల ఉన్న సంపద దోచుకొని, వారసత్వ కట్టడాలను కూల్చడానికి రేవంత్ సర్కార్ కుట్రలు పన్నుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ మేరకు ఎక్స్‌లో ఆరోపించారు. రామప్ప దేవాలయానికి అతి సమీపంలో ఓపెన్ కాస్ట్ బొగ్గు గని ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవడం దారుణమని అన్నారు. మీటర్ల కొద్ది లోతులో తవ్వకాలు, బ్లాస్టింగ్స్ చేయడం వల్ల తెలంగాణ శిల్పకళకు ప్రతిరూపం, యునెస్కో ద్వారా ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాల యానికి, రామప్ప చెరువుకు తీవ్ర ముప్పు వాటిల్లనుందని ఆందోళన వ్యక్తం చేశారు. వారసత్వ సంపదను ధ్వంసం చేసే కుట్రలను బీఆర్ఎస్ వ్యతిరేకిస్తుందని వెల్లడించారు. ప్రఖ్యాత రామప్ప దేవాలయానికి హాని చేసే ఓపెన్ కాస్ట్ బొగ్గు గని ప్రతిపాదనను వెంటనే వెనక్కి తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ఒక్కో ఉద్యోగికీ రూ.1,10,250 బోనస్

ప్రజానావ, హైదరాబాద్: దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకుని సింగరేణి కార్మికులకు కేంద్రం బోనస్‌ను ప్రకటించింది. ఈ మేరకు ఒక్కో ఉద్యోగికి రూ.1,10,250 చొప్పున బోనస్ ఇవ్వాలని నిర్ణయించినట్లు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, సింగరేణి భవిష్యత్తు కోసం యాజమాన్యం, కార్మికులు మరింత సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రస్తుత అవసరాలు, భవిష్యత్తు దృష్ట్యా సింగరేణి కూడా బొగ్గు ఉత్పత్తిని మరింతగా పెంచేందుకు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు. రానున్న దసరా, దీపావళి, నవరాత్రుల పండుగల కానుకగా సింగరేణి కార్మికులకు ఒక్కొక్కరికి రూ.1,10,250 చొప్పున బోనస్ ఇవ్వాలని నిర్ణయమైనది. దేశానికి వెలుగులు పంచేందుకు పగలు, రాత్రి కష్టపడి పనిచేస్తున్న సింగరేణి కార్మికుల శ్రమ వెలకట్టలేనిది. సింగరేణి బొగ్గు ఉత్పత్తి సంస్థ మాత్రమే కాదు. సింగరేణి పరిశ్రమ మన తెలంగాణ రాష్ట్రానికి కొంగు బంగారం. లక్షలాది కుటుంబాలకు జీవనాధారం. దేశాభివృద్ధిలో, తెలంగాణ అభివృద్ధిలో కీలక భాగస్వామి అని అన్నారు. దేశ ప్రగతిలో, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి మరింత కీలకపాత్ర పోషించాలని కిషన్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం కూడా సింగరేణికి ఇవ్వాల్సిన రూ.60 వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. సింగరేణి కార్మికులకు ముందస్తు దసరా, దీపావళి సుభాకాంక్షలను కిషన్ రెడ్డి తెలియజేశారు.

సర్‌పై ప్రతిపక్షాలది తప్పుడు ప్రచారం

• ఇది బీజేపీ కార్యక్రమం కాదు.. ఈసీఐ చేపట్టిన ప్రక్రియ

• వలస వెళ్లిన ఓటర్ల వివరాలు సరిచేయడమే దీని ఉద్దేశం

• బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

ప్రజానావ, హైదరాబాద్: ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఆరోపించారు. ఎస్ఐఆర్‌ను బీజేపీ చేపట్టిన కార్యక్రమంగా చిత్రీకరించడం సరికాదని, ఇది భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) నిర్వహిస్తున్న ప్రక్రియ అని స్పష్టం చేశారు. చనిపోయినవారు, నకిలీ ఓటర్లు, విదేశీయుల పేర్లను తొలగించడంతో పాటు వలస వెళ్లిన ఓటర్ల వివరాలను సరిచేయడమే దీని ప్రధాన ఉద్దేశమని చెప్పారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలోనూ ఇలాంటి ప్రక్రియ జరిగిందని గుర్తుచేశారు. అప్పట్లో వ్యతిరేకించని కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష నేతలు ఇప్పుడు ఎందుకు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎస్ఐఆర్ అనంతరం కేరళలో కాంగ్రెస్ విజయం సాధించిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. దీనిపై ప్రతిపక్షాల వద్ద సమాధానం లేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఓడిపోయిన ప్రతిసారీ కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు ఎన్నికల సంఘం లేదా ఈవీఎంలపై ఆరోపణలు చేయడం అలవాటుగా మారిందని రామచందర్‌రావు విమర్శించారు. ఎస్ఐఆర్ పేరుతో ప్రజల్లో అనవసర భయాందోళనలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాగా, ఎస్ఐఆర్ ద్వారా ఉద్దేశపూర్వకంగా ఓటర్ల పేర్లను తొలగించి బీజేపీకి లబ్ధి చేకూర్చేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ మేరకు ఆదివారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌తో పాటు దేశంలోని పలు ప్రాంతాల్లో నిరసనలు చేపట్టాయి. ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి 13 కోట్ల పేర్లను తొలగించారని ప్రతిపక్షాలు ఆరోపించగా, బీజేపీ ఆ ఆరోపణలను ఖండించింది.

భారీగా ధరలు పెంచిన ఇండిగో

• నేటి నుంచి అమల్లోకి కొత్త ఛార్జీలు

న్యూఢిల్లీ: దేశీయ విమానయాన రంగంలో అగ్రగామి సంస్థ అయిన ఇండిగో ప్రయాణికులపై అదనపు భారాన్ని మోపనుంది. విమాన ఇంధనం (ఏటీఎఫ్) ధరలు భారీగా పెరగడంతో ఫ్యూయల్ సర్‌చార్జ్‌ను పెంచుతున్నట్లు సోమవారం ప్రకటించింది. ఈ సూతన ఛార్జీలు అక్టోబర్ 6వ తేదీ నుంచి చేసే అన్ని కొత్త బుకింగ్‌లకు వర్తిస్తాయని సంస్థ స్పష్టం చేసింది. గత కొన్ని నెలలుగా ఏటీఎఫ్ ధరలు నిరంతరాయంగా పెరుగుతున్నాయని, గత నెలతో పోలిస్తే తాజాగా 14 శాతానికి పైగా ధర పెరిగిందని ఇండిగో ఒక ప్రకటనలో తెలిపింది. గడిచిన దశాబ్ద కాలంలో ఇదే అత్యధికమని పేర్కొంది. విమానయాన సంస్థల నిర్వహణ వ్యయంలో ఇంధన ఖర్చులే కీలకమని, ఈ పెరుగుదల తమ సంస్థతో పాటు మొత్తం ఏవియేషన్ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించింది. సూతన ఛార్జీల ప్రకారం.. దేశీయ మార్గాల్లో 500 కిలోమీటర్ల వరకు ప్రయాణించే వారిపై రూ. 375–501 నుంచి 1,000 కి.మీ. వరకు రూ. 600 వసూలు చేయనున్నారు. అదేవిధంగా, 1,001–1,500 కి.మీ. ప్రయాణానికి రూ. 900... 1,501–2,000 కి.మీ. దూరానికి రూ. 1,150.. 2,000 కి.మీ. దాటిన ప్రయాణాలకు రూ. 1,300 చొప్పున ఫ్యూయల్ సర్‌చార్జ్ వర్తిస్తుంది. అంతర్జాతీయంగా సార్క్ దేశాలకు రూ. 1,000 నుంచి రూ. 3,000 వరకు, సౌత్ ఈస్ట్ ఆసియా, గల్ఫ్, మిడిల్ ఈస్ట్ దేశాలకు రూ. 5,500, ఆఫ్రికా, యూరప్ దేశాలకు రూ. 6,000 ఫ్యూయల్ ఛార్జ్‌ను నిర్ణయించారు.

సింగరేణి కార్మికుల సమస్యలు రెండు నెలల్లో పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

విమర్శించారు. మూడు నెలల క్రితం తాము ఒత్తిడి తెస్తేనే మెడికల్ బోర్డు పెట్టారని.. కానీ మెడికల్ బోర్డుకు అప్లయ్ చేసుకున్న వారిలో 10శాతం మందిని మాత్రమే అన్ ఫిట్ చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత అన్ ఫిట్ కోసం అప్లయ్ చేసుకున్న వాళ్లందరినీ అన్ ఫిట్ చేసి వాళ్ల వారసులకు ఉద్యోగాలిచ్చామని గుర్తు చేశారు.

బిచ్చం కాదు.. కార్మికుల హక్కు

కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం డిపెండెంట్ ఉద్యోగాలను ఇవ్వకుండా కార్మికులను ఇబ్బంది పెట్టే పని చేస్తుందన్నారు. డిపెండెంట్ ఉద్యోగాలు మీరు వేసే బిచ్చం కాదు, అది కార్మికుల హక్కు అని చెప్పారు. సింగరేణి లాభాల్లో 35 శాతం కార్మికులకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలియాస్ పేర్లతో ఉద్యోగాలు చేస్తున్న వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వకుండా విజిలెన్స్ విచారణతో ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఇలా వేధింపులకు గురి చేసి అక్రమంగా ఉద్యోగాల నుంచి తొలగించిన వాళ్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. సింగరేణి బాగుంటేనే తెలంగాణ బాగుంటుందని.. తెలంగాణకు సింగరేణి ఆత్మవంటిదన్నారు. అలాంటి సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం టీఆర్ఎస్, హెచ్ఎంఎస్ పోరాటం చేస్తుందన్నారు. సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం రూ.60వేల కోట్లు బకాయిలు పెట్టటంతోనే సంస్థ ఇబ్బందుల్లో ఉందన్నారు. వెంటనే ఆ బకాయిలను చెల్లించి సంస్థను కాపాడాలని డిమాండ్ చేశారు.

సింగరేణి ద్రోహుల చేతిలో ఉంది: రియాజ్ అహ్మద్

సింగరేణి సంస్థ ద్రోహుల చేతిలో బందీ అయ్యిందని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు. స్వతంత్ర సంస్థగా ఉండాల్సిన సింగరేణిని మంత్రుల చేతిలో కీలుబొమ్మగా మార్చేశారన్నారు. ఇకనైనా యాజమాన్యం వైఖరిలో మార్పు రావాలని డిమాండ్ చేశారు. డిపెండెంట్ ఉద్యోగాలు సహా కార్మికుల సంక్షేమం కోసం పనిచేయాలని సూచించారు. కొత్త బొగ్గు బావులను ప్రైవేట్ సంస్థలకు కాకుండా సింగరేణి ద్వారా నిర్వహించాలని.. సైనీ బ్లాక్‌లో కూడా సింగరేణి నుంచి కార్మికులను నియమించాలన్నారు.

యెమెన్‌లో మళ్లీ రణరంగం

నానా: యెమెన్‌లో అంతర్యుద్ధం మరోసారి తీవ్రరూపం దాల్చింది. సౌదీ అరేబియా మద్దతు ఉన్న యెమెన్ ప్రభుత్వ బలగాలు, ఇరాన్ మద్దతున్న హూతీ తిరుగుబాటుదారుల మధ్య పోరు ఉధృతమవుతోంది. జులైలో కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన తర్వాత ఇరుపక్షాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఈ నేపథ్యంలో హూతీల పై భారీ సైనిక చర్య చేపట్టనున్నట్లు యెమెన్ ప్రభుత్వం ప్రకటించింది. మరోవైపు, హూతీలు కీలకమైన తుర్బా పట్టణాన్ని తమ నియంత్రణలోకి తీసుకున్నట్లు ప్రకటించారు. తైజ్ నగరంలోకి చొచ్చుకెళ్లేందుకు హూతీలు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో తుర్బా వ్యూహాత్మకంగా కీలక ప్రాంతంగా మారింది. స్థానిక ప్రభుత్వానికి కేంద్రంగా ఉన్న ఏడెన్, యెమెన్‌లో మూడో అతిపెద్ద నగరమైన తైజ్‌ను కలిపే ప్రధాన రహదారిపై ఈ పట్టణం ఉంది. తైజ్‌ను హూతీల నుంచి రక్షిస్తున్న ప్రభుత్వ బలగాలకు తుర్బా కీలక స్థావరంగా ఉంది. ఇప్పటికే తైజ్ శివార్లలోని పలు ప్రాంతాలను హూతీలు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. హూతీల ఆధీనంలోని ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకోవడమే లక్ష్యంగా 'డాన్ ఆఫ్ యెమెన్' పేరుతో స్థానిక ప్రభుత్వం భారీ సైనిక చర్యను ప్రారంభించింది. ఇందులో భాగంగా బాబ్ ఎల్ మండెబ్ జలసంధి ప్రాంతంలో పైచేయి సాధించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ధుబాబ్‌తో పాటు సమీపంలోని విమానాశ్రయాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది.

3.77 లక్షల మందికి పైగా మృతి

యెమెన్ సంక్షోభం ప్రపంచంలోని అత్యంత తీవ్రమైన మానవతా విపత్తుల్లో ఒకటిగా మారింది. ప్రభుత్వ బలగాలు, హూతీల మధ్య పోరుతో పాటు ఆకలి, వ్యాధుల కారణంగా ఇప్పటివరకు 3.77 లక్షల మందికి పైగా మరణించినట్లు అంచనాలు ఉన్నాయి. మరో 45 లక్షల మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఆరోగ్య వ్యవస్థ దెబ్బతినడంతో కలరా వంటి వ్యాధులు విస్తరించాయి. పోషకాహార లోపం కూడా తీవ్రస్థాయికి చేరింది. దేశ జనాభాలో 80 శాతానికి పైగా ప్రజలు మానవతా సహాయంపై ఆధారపడుతున్న పరిస్థితి నెలకొంది.

సలేహ్ పాలనతో మొదలైన అస్థిరత

యెమెన్‌లో ప్రస్తుత సంక్షోభానికి దశాబ్దాల నాటి రాజకీయ పరిణామాలు ప్రధాన కారణంగా నిలిచాయి. మూడు దశాబ్దాలకు పైగా దేశాన్ని పాలించిన అలీ అబ్దుల్లా సలేహ్.. 2011లో 'అరబ్ స్ప్రింగ్' ఉద్యమం నేపథ్యంలో తీవ్ర ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. 2012లో ఉపాధ్యక్షుడు అబ్దుల్ మన్సూర్ హాదీకి అధికారాన్ని బదిలీ చేసి పదవి నుంచి తప్పుకున్నారు. సలేహ్ 1978 నుంచి 1990 వరకు ఉత్తర యెమెన్ అధ్యక్షుడిగా, అనంతరం 2012 వరకు ఐక్య యెమెన్ తొలి అధ్యక్షుడిగా కొనసాగారు. ఉత్తర, దక్షిణ యెమెన్‌ల ఏకీకరణలో ఆయన కీలక పాత్ర పోషించారు. 1994లో జరిగిన అంతర్యుద్ధంలో దక్షిణ ప్రాంత వేర్పాటువాదులను ఓడించి తన అధికారాన్ని మరింత బలోపేతం చేసుకున్నారు. 2004 నుంచి 2010 మధ్య ఉత్తర యెమెన్‌లో హూతీ తిరుగుబాటుదారులపై పలు సైనిక చర్యలు చేపట్టారు. అయితే సలేహ్ పదవి నుంచి తప్పుకున్న తర్వాత రాజకీయ అస్థిరతను హూతీలు తమకు అనుకూలంగా మలుచుకున్నారు.

మేం అనుమతివ్వలేదు!

(మొదటిపేజీ తరువాయి)

చేయాలంటే అధికారికంగా సవరణ చేయాల్సి

కాంగ్రెస్‌లో చేరిన పెద్దకల్వల గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు

ప్రజానావ, పెద్దపల్లి : మండలంలోని పెద్దకల్వల గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, గ్రామ ఉపసర్పంచ్ పర్స లక్ష్మీ శంకర్, ఒకటవ వార్డు సభ్యులు జక్కుల రుక్మమ్మ, బిఆర్ఎస్ నాయకులు లక్ష్మి నారాయణ, పర్స పవన్ కళ్యాణ్ ఇతర నాయకులు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత తీసుకెళ్లే విధంగా పని చేయాలని ప్రభుత్వ విప్ విజయరమణ రావు వారందరికీ పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దకలవల మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 1న తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ వేడుకలు

- రానున్న ఫోక్ సింగర్స్, యూట్యూబర్లు
- నేడు సిరిసిల్ల ప్రభుత్వ కళాశాల
- మైదానం సభాస్థలి పరిశీలన, పోస్టర్ల ఆవిష్కరణ

ప్రజానావ, సిరిసిల్ల : తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో నవంబర్ 01 వ తేదీ ఆదివారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మొదటిసారిగా ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ ఆవిర్భావ వేడుకల సందర్భంగా మంగళవారం సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం సభాస్థలి పరిశీలన జరుపనున్నారు. ఈ సందర్భంగా ఆవిర్భావ వేడుకలు పోస్టర్ ఆవిష్కరిస్తారు. అనంతరం వేడుకలకు సంబంధించి పూర్తి వివరాలను తెలంగాణ ఫోక్ ఇండస్ట్ రీ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడిస్తారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ రాష్ట్ర బాధ్యులు, యూట్యూబ్ స్టార్స్ హాజరవుతున్నట్లు తెలిపారు. తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ వేడుకలు మొట్ట మొదటిసారిగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో అత్యంత ఘనంగా జరుపుకొనుటకు అందరి సహకారం కోరుతున్నట్లు తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ కార్య నిర్వహణ కమిటీ తెలిపారు.

దసరా, సద్దుల బతుకమ్మకు ముస్తాబైన భీమేశ్వరాలయం

ప్రజానావ, వేములవాడ : సద్దుల బతుకమ్మ, విజయదశమి పర్వదినాల సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. రంగురంగుల విద్యుద్దీపాలు, సీరియల్ సెట్లు, హైమాస్ట్ ఫోకస్ లైట్ల ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఆలయ మండపంలో ప్రత్యేక పూజా మండపాన్ని సిద్ధం చేస్తున్నారు. భీమేశ్వర సదన్ వద్ద మహిళలు బతుకమ్మ, కోలాటం, దాండియా నిర్వహించేందుకు పార్కింగ్ ప్రదేశాన్ని సిద్ధం చేస్తున్నారు. బతుకమ్మ నిమజ్జనానికి కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈవో రమాదేవి ఆదేశాల మేరకు ఈఈ రాజేష్ పనులను పరిశీలించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ వివరాలను పీఆర్వో పెరిక శ్రీనివాస్ తెలిపారు.

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

- అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు
- ప్రజావాణిలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్

ప్రజావాణి, పెద్దపల్లి : అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి మండలం కనగర్తి గ్రామానికి చెందిన బండ్రి అజయ్ కుమార్ తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మండలం రాంపల్లి గ్రామానికి చెందిన గౌడ అశోక్ తన కుమార్తె గౌడ శ్రీవల్లికు 100 శాతం వికలాంగత్వం ఉందని తనకు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ నిబంధనల ప్రకారం పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రామగిరి మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన మల్లేశ్వరి తన ఇంటికి సింగరేణి ప్రాజెక్టు వారు ప్రాజెక్టు నెంబర్ కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ విమానాశ్రయంలో బంగారం సీజ్

రూ.1.20 కోట్ల విలువైనదిగా గుర్తింపు

ప్రజానావ, హైదరాబాద్: శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్‌జీఐఏ)లో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు భారీగా బంగారం పట్టుకున్నారు. సోమవారం ఓ ప్రయాణికుడి నుంచి సుమారు 800 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ. 1.20 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. పక్కా సమాచారం మేరకు డీఆర్ఐ అధికారులు ఈ ఆపరేషన్ నిర్వహించారు. తిరుచ్చిరాపల్లి నుంచి ఇండిగో విమానంలో వచ్చిన ఓ ప్రయాణికుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని హైదరాబాద్‌కు చెందిన నగల వ్యాపారిగా గుర్తించారు. అతని లగేజీని తనిఖీ చేయగా, అక్రమంగా తరలిస్తున్న బంగారు ఆభరణాలు బయటపడ్డాయి. తొలుత కస్టమ్స్ అధికారులు సాధారణ తనిఖీల్లో ఈ బంగారాన్ని గుర్తించారు. అనంతరం ప్రయాణికుడిని విచారణ కోసం డీఆర్ఐ అధికారులకు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- గడ్డం వెంకట స్వామి (కాక) జయంతి వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్

ప్రజానావ, పెద్దపల్లి : మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన గడ్డం.వెంకట స్వామి (కాక) జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మారు మూల ప్రాంతంలో జన్మించినప్పటికీ జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగిన మహనీయులు గడ్డం.వెంకట స్వామి (కాక) కేంద్ర మంత్రిగా, వివిధ పదవులు చేపట్టి, ప్రజలకు సేవ చేశారని, అటువంటి మహనీయులు మన ప్రాంతంలో జన్మించడం మనందరికీ గర్వ కారణమని అన్నారు. జి. వెంకట స్వామి అందించిన స్ఫూర్తితో మనందరం పని చేయాలని, విధులు నిర్వహించే సమయంలో అట్టడుగు వర్గాల వారికి మన వంతు సహకారం అందేలా చూడాలని కలెక్టర్ సూచించారు. మన ప్రాంతంలోని పేదలకు వెంకటస్వామి అనేక సేవలు అందించారని, ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయడంలో కీలకపాత్ర పోషించారన్నారు. కేంద్ర, రాష్ట్ర స్థాయి ప్రభుత్వాలలో కీలక పాత్ర పోషించి, పేదల అభ్యున్నతి కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం తపించి పని చేశారని, తెలంగాణ సమాజం పడే బాధలను అర్థం చేసుకున్నారని, ప్రజల కష్టాల నివారణకు కృషి చేశారని అన్నారు. కోల్ బెల్ట్ ఏరియాలో కార్మికుల గుండెల్లో చిరస్థాయి స్థానం పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్, సిపిఓ రవీందర్, ఇంటర్మీడియట్ అధికారిణి కల్పన, యువజన, క్రీడా శాఖ అధికారి సురేష్, కలెక్టరేట్ సిబ్బంది, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇక గంటలోపే రాయచూర్

- నాలుగు లేన్లుగా రూపుదిద్దుకోనున్న మహబూబ్‌నగర్–రాయచూర్ జాతీయ రహదారి
- రూ.2,278 కోట్లతో విస్తరణ పనులు
- 2027 చివరి నాటికి అందుబాటులోకి
- 850 మంది నిర్వాసితులకు రూ.123 కోట్ల పరిహారం

ప్రజానావ, హైదరాబాద్: మహబూబ్‌నగర్–రాయచూర్ మధ్య జాతీయ రహదారి ఇక నాలుగు లేన్లుగా రూపుదిద్దుకోనుంది. హైదరాబాద్–గోవా (పనాజీ) జాతీయ రహదారి మార్గంలో కీలకమైన ఎన్‌హెచ్–167లో భాగంగా చేపడుతున్న ఈ విస్తరణ పూర్తయితే మహబూబ్‌నగర్ నుంచి రాయచూర్‌కు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనుంది. వాహనాల రాక పోకలు, రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చేపట్టింది. మహబూబ్‌నగర్–రాయచూర్ మార్గం గతంలో సింగిల్ లేన్ రహదారిగా ఉండేది. 2012లో జాతీయ రహదారి హోదా లభించడంతో దీనిని సుమారు 100 అడుగుల వెడల్పుతో రెండు లేన్ల రహదారిగా అభివృద్ధి చేసేందుకు కేంద్రం నిధులు మంజూరు చేసింది. 2013–2015 మధ్య ఈ పనులు పూర్తయ్యాయి. అయితే వాహనాల సంఖ్య గణనీయంగా పెరగడంతో ప్రస్తుత రహదారిపై ట్రాఫిక్ ఒత్తిడి, ప్రమాదాల సంఖ్య పెరిగింది. దీంతో నాలుగు లేన్లుగా విస్తరించే పనులకు కేంద్రం శ్రీకారం చుట్టింది. ఈ ప్రాజెక్టుకు రూ.2,500 కోట్ల మేర నిధులు కేటాయించగా, రూ.2,278.38 కోట్ల విలువైన టెండర్‌ను ఖరారు చేసి కాంట్రాక్టు అప్పగించారు. ప్రస్తుతం మొత్తం 200 అడుగుల వెడల్పుతో ఆధునిక ప్రమాణాలతో రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో రహదారి విస్తరణ కోసం భూములు, ఇళ్లు కోల్పోయిన 850 మంది నిర్వాసితులకు ఇప్పటికే రూ.123 కోట్ల పరిహారం చెల్లించినట్లు అధికారులు తెలిపారు.

80 కి.మీ. మేర నిర్మాణం

మహబూబ్‌నగర్ జిల్లాలో సుమారు 80.01 కిలోమీటర్ల మేర నాలుగు లేన్ల రహదారిని నిర్మిస్తున్నారు. పాలమూరు యూనివర్సిటీ నుంచి ప్రారంభమయ్యే ఈ రహదారి మన్యంకొండ, దేవరకద్ర, మరికల్, జక్లేర్, మక్తల్, మగనూరు మీదుగా గూడెబల్లూరు వరకు కొనసాగుతుంది. నిర్మాణంలో భాగంగా ప్రస్తుత రెండు లేన్ల రహదారి మధ్యలో సెంటర్ మార్కింగ్ చేస్తూ ఇరువైపులా ఉన్న ముళ్లపొదలు, ఇతర అడ్డంకులను తొలగిస్తున్నారు. బాగ్‌మార్‌సాబ్ మలుపు నుంచి దేవరకద్ర వరకు, దేవరకద్ర నుంచి మరికల్ వరకు పలు ప్రాంతాల్లో రహదారి నిర్మాణ పనులు ఇప్పటికే గణనీయంగా పూర్తయ్యాయి. మరికల్–మగనూరు మధ్య పలుచోట్ల మట్టి తొలగింపు, కంకర పరిచే పనులు కొనసాగుతున్నాయి.

గోవా ప్రయాణానికి కీలక మార్గం

హైదరాబాద్ నుంచి గోవా వెళ్లేందుకు ఉన్న ప్రధాన మార్గాల్లో మహబూబ్‌నగర్–రాయచూర్ రహదారి ఒకటి. గోవాతో పాటు గోకర్ణ, మురుడేశ్వర్, హుబ్లీ, విజయపుర తదితర పర్యాటక ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు కూడా ఈ మార్గాన్ని అధికంగా వినియోగిస్తున్నారు. నాలుగు లేన్ల రహదారి అందుబాటులోకి వస్తే ప్రయాణ సౌలభ్యం మెరుగుపడటంతో పాటు రాకపోకల వేగం పెరిగి ప్రమాదాల ముప్పు తగ్గే అవకాశం ఉంది. 2027 చివరి నాటికి రహదారిని పూర్తిచేసి వాహన రాకపోకలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

రోడ్డు ప్రమాద బాధితులకు కందాల పరామర్శ

- గాయపడిన కూలీలకు ఆర్థిక సాయం
- మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన
- మృతురాలి కుటుంబానికి సానుభూతి

ప్రజానావ, ఖమ్మం : రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యవసాయ కూలీలను పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు. మండల పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం కామంచికల్లు గ్రామానికి చేరుకున్న ఆయన పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, గ్రామ సర్పంచ్ బొప్పి ప్రభాకర్, పార్టీ నాయకులతో కలిసి ప్రమాద బాధితుల ఇళ్లకు వెళ్లారు. ఇంటి వద్ద చికిత్స పొందుతున్న కోళ్ల లక్ష్మి, ఉమారాణి, యాసారపు ధనలక్ష్మి, బొమ్మగాని నారమ్మ, మాదాసు రమణ, కొంపల్లి మంగమ్మ, మిర్యాల కమలమ్మ, గుండు వీరలక్ష్మి, ఎర్రసంగి పార్వతి, రమణ, కాశీ లక్ష్మి, రాములమ్మలను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును, ప్రస్తుతం అందుతున్న వైద్యాన్ని బాధితులను అడిగి తెలుసుకున్న కందాల ఉపేందర్‌రెడ్డి తన వంతుగా ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న మిగిలిన ప్రమాద బాధితులను కూడా పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యారోగ్య సిబ్బందికి సూచించారు. తాను, బీఆర్ఎస్ పార్టీ బాధిత కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని, ఎలాంటి అధైర్యానికి గురికావద్దని కందాల ఉపేందర్‌రెడ్డి భరోసా కల్పించారు. ఇదే ప్రమాదంలో మృతిచెందిన దొంతుసరపు భారతమ్మ కుటుంబాన్ని కూడా ఆయన పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించిన కందాల, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతురాలి కుటుంబానికి కూడా తనవంతుగా ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఎండపల్లి వరప్రసాద్, సొసైటీ చైర్మన్ జరుపుల లక్ష్మణ్‌నాయక్, డైరెక్టర్ మేదరమెట్ల శ్రీనివాస్, ముత్యం కృష్ణారావు, బానోతు కృష్ణ, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జంగాల ఉపేందర్, పార్టీ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

ప్రజానావ, సిరిసిల్ల: ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రజావాణి నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ప్రజావాణిలో 115 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులకు అర్జీలను పంపించి, సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో ఒకటి, వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో మూడు అర్జీలు వచ్చాయి. మండలాల ప్రజావాణిలోనూ పలు దరఖాస్తులు స్వీకరించారు. ప్రతి సోమవారం ఐడీఓసీతో పాటు ఆర్డీఓ, ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహిస్తున్నందున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అన్ని అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్వో జయశ్రీ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

కేబీఆర్ పార్క్ చుట్టూ శాశ్వతంగా వన్‌వే

- జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ ప్రకటన

ప్రజానావ, హైదరాబాద్: హైదరాబాద్ నగరంలోని కేబీఆర్ పార్క్ చుట్టూ ప్రస్తుతం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న వన్–వే ట్రాఫిక్ విధానాన్ని శాశ్వతం చేయనున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ సోమవారం ప్రకటించారు. దీనితో పాటు ఈ ప్రాంతంలో గతంలో ప్రతిపాదించిన హెచ్–సిటీ ఇన్‌ఫ్రా పనుల్లో కొన్నింటిని రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ నిర్ణయం ద్వారా సుమారు రూ. 400 కోట్ల మేర ప్రజాధనం ఆదా కానుంది. సోమవారం కేబీఆర్ పార్క్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ మార్గాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించిన అనంతరం కమిషనర్ మీడియాతో మాట్లాడారు. వన్–వే విధానం, ఫ్రీ–లెఫ్ట్ టర్న్‌ల ఏర్పాటు వల్ల ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గి, వాహనాల రాకపోకలు మెరుగుపడ్డాయని ఆయన తెలిపారు. సవరించిన ప్రణాళిక ప్రకారం, నాగార్జున సర్కిల్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు ఆరు వరుసల స్టీల్ బ్రిడ్జి (ఫ్లైఓవర్) నిర్మిస్తామని, దీనిని ఏడాది కాలంలోనే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. అలాగే కేబీఆర్ పార్క్ సమీపంలో ఒక అండర్‌పాస్?ను కూడా నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో హెచ్–సిటీ ప్రాజెక్టు కింద రూ. 1,090 కోట్ల అంచనా వ్యయంతో కేబీఆర్ పార్క్ చుట్టూ పలు ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మాణాన్ని ప్రతిపాదించారు. ట్రాఫిక్ సమస్యను నివారించేందుకు అత్యవసరమైన చోట మాత్రమే ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మించాలని నిర్ణయించారు. ఈ మార్పుల ద్వారా నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించడమే కాకుండా, పెద్ద ఎత్తున ప్రజాధనం ఆదా అవుతుందని అధికారులు భావిస్తున్నారు.

జాతీయ రహదారి వెంట 35 వేల జీడిమామిడి మొక్కలు

- దేశంలోనే తొలిసారి భారీ ప్లాంటేషన్
- రామాయంపేట–సిద్దిపేట మధ్య ఎన్‌హెచ్–765డీజీ వెంట కార్యక్రమ
- గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా ప్రారంభం



ప్రజానావ, మెదక్: దేశంలోనే తొలిసారిగా జాతీయ రహదారి వెంట భారీ స్థాయిలో జీడిమామిడి మొక్కలు నాటే కార్యక్రమానికి మెదక్ జిల్లా రామాయంపేట వేదిక కానుంది. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు ఆధ్వర్యంలో రామాయంపేట నుంచి సిద్దిపేట వరకు ఎన్‌హెచ్–765డీజీ జాతీయ రహదారి వెంట సుమారు 35 వేల జీడిమామిడి మొక్కలను నాటేందుకు ఏర్పాట్లు చేశారు. జాతీయ రహదారి వెంబడి ఒకేసారి ఇంత భారీ స్థాయిలో జీడిమామిడి మొక్కలను నాటడం దేశంలోనే ఇదే తొలిసారి అని నిర్వాహకులు తెలిపారు. రహదారి వెంట అందుబాటులో ఉన్న భూమిని ఉత్పాదకంగా వినియోగించుకోవడంతో పాటు పచ్చదనం పెంపొందించడం, పర్యావరణ సుస్థిరతను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా రామాయంపేటలోని అమోఘ్ హోటల్ సమీపంలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద సాయంత్రం 3.30 గంటలకు జీడిమామిడి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి, గంటపాటు అక్కడ జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా గవర్నర్ మధ్యాహ్నం 2.30 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(ఐడీఓసీ)కి చేరుకుంటారు. 2.40 గంటలకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిర్వహించే 'నషా ముక్త్ భారత్' ర్యాలీని ప్రారంభిస్తారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. 2.50 గంటలకు ఐడీఓసీలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి స్టాళ్లను సందర్శించి స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమావేశమవుతారు. అనంతరం నూతనంగా ఎన్నికైన భారతీయ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులతో భేటీ అవుతారు. మధ్యాహ్నం 3 గంటలకు ఐడీఓసీ నుంచి రామాయంపేటకు బయలుదేరి, 3.30 గంటలకు జాతీయ రహదారి వెంట జీడిమామిడి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారు.

తెలంగాణ ప్రాజెక్టులకు చేయూతనివ్వండి

- ఎల్‌బీనగర్–హయత్‌నగర్ డబుల్ డెక్కర్ కారిడార్ ఏర్పాటు చేయాలి
- కేంద్ర మంత్రి గడ్కరీతో భేటీలో మంత్రి కోమటిరెడ్డి కీలక ప్రతిపాదనలు
- ఐదు రోప్‌వేలకు రూ.1,230 కోట్ల ప్రతిపాదన

ప్రజానావ, హైదరాబాద్: తెలంగాణలో కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. తెలంగాణ–ఆంధ్రప్రదేశ్ మధ్య రహదారి అనుసంధానాన్ని బలోపేతం చేయడం, హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, పర్యాటక ప్రాంతాలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించడం, ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేసేలా పలు ప్రాజెక్టులకు కేంద్రం నిధులు, అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గుజరాత్‌లోని స్టాట్యూ ఆఫ్ యూనిటీ ప్రాంగణంలో జరుగుతున్న 'చింతన్ శివిర్–2026' కార్యక్రమంలో పాల్గొన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.. ఈ సందర్భంగా నితిన్ గడ్కరీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తెలంగాణకు సంబంధించిన పలు రహదారి, రవాణా ప్రాజెక్టులపై చర్చించారు.

ఎల్‌బీనగర్–హయత్‌నగర్ కారిడార్‌కు మోక్షం

హైదరాబాద్ తూర్పు ప్రాంతంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం చూపేందుకు ఎల్‌బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు సుమారు 6 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి వెంటనే అనుమతులు ఇవ్వాలని కోమటిరెడ్డి కోరారు. 2026–27 వార్షిక ప్రణాళికలో ఈ ప్రాజెక్టుకు చోటు కల్పించి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రెండో దశలో మియాపూర్–ఎల్‌బీనగర్ మెట్రో రైలు కారిడార్‌ను హయత్‌నగర్ వరకు పొడిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో.. ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్‌ను మెట్రో మార్గంతో సమన్వయం చేసుకునేలా చేపట్టాలని సూచించారు. ఎన్‌హెచ్–65లో ఎల్‌బీనగర్–మల్కాపూర్ సెక్షన్‌ను సర్వీస్ రోడ్లతో సహా ఆరు లేన్లుగా అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే రూ.545 కోట్లతో కేంద్రం అనుమతులు ఇచ్చిందని మంత్రి తెలిపారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డులో ఉత్తర భాగానికి త్వరితగతిన ఆర్థిక, కేంద్ర మంత్రివర్గ ఆమోదాలు ఇవ్వాలని కోమటిరెడ్డి కోరారు. సంగారెడ్డి–నర్సాపూర్–తూప్రాన్, గజ్వేల్, జగదేవ్‌పూర్, భువనగిరి, చౌటుప్పల్ మార్గంలో 161.518 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఈ ప్రాజెక్టుకు భూసేకరణ వ్యయంలో 50 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఇప్పటికే 90 శాతానికి పైగా భూములకు అవార్డులు ఆమోదమయ్యాయని, ఎన్‌హెచ్ ఏఐ టెండర్లు కూడా ఆహ్వానించిందని చెప్పారు. ఈ నేపథ్యంలో కేంద్రం వీలైనంత త్వరగా ఆర్థిక, కేబినెట్ ఆమోదాలు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్–విజయవాడ–మచిలీపట్నం ఎన్‌హెచ్–65ను ఆరు లేన్లుగా విస్తరించే పనులను వేగవంతం చేయాలని, హైదరాబాద్–(శ్రీశైలం ఎన్‌హెచ్–765పై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సహకరించాలని కూడా మంత్రి విజ్ఞప్తి చేశారు. వీటి అంచనా వ్యయం రూ.1,230 కోట్లుగా ఉందని తెలిపారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, నల్గొండ హనుమాన్ హిల్, నాగార్జునసాగర్–నాగార్జునకొండ, పెద్దపల్లి జిల్లా మంథని రామగిరి కోట, నిజామాబాద్ కిల్లా రామాలయం ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టులను ప్రతిపాదించినట్లు వివరించారు.

33 రహదారి పనులకు రూ.1,227 కోట్లు

2026–27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధి (సీఆర్ఐఎఫ్) కింద తెలంగాణలో 33 రహదారి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని మంత్రి కోరారు. మొత్తం 511.68 కిలోమీటర్ల మేర చేపట్టనున్న ఈ పనులకు రూ.1,227.75 కోట్ల అంచనా వ్యయం అవుతుందని తెలిపారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రతిపాదించిన ఈ పనులు రాష్ట్రవ్యాప్తంగా సమతుల్య ప్రాంతీయ అభివృద్ధికి కీలకమని పేర్కొంటూ.. 2026–27 సీఆర్ఐఎఫ్ కింద వాటికి నిధులు మంజూరు చేయాలని గడ్కరీని కోరారు.

ఏసీబీ వలలో జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్

ప్రజానావ, హైదరాబాద్: నిర్మాణ అనుమతులు, క్లియరెన్స్ కోసం రూ.4 లక్షలు లంచం డిమాండ్ చేసిన జీహెచ్ఎంసీ మెహదీపట్నం టౌన్ ప్లానిం

ప్రపంచాన్ని వదలని మహమ్మారులు!?

ప్రపంచాన్ని మహమ్మారులు వదలట్లేదు. మొన్న కరోనా, నిన్న ఎబోలా.. నేడు మరోటి. ఇలా ప్రపంచాన్ని ఎదో ఒక వ్యాదితో అతలాకుతలం చేస్తున్నాయి. కరోనాతో ప్రపంచాని అతలాకుతలం చేసిం ది ప్రతీ ఒక్కరికి తెలిసిందే. ఇప్పటికీ ఆ పీడకలనుంచి ఇకా కోలుకోలేదు. ఆ తరువాత ఎబోలా వ్యాధి కొన్ని దేశాలపై ముప్పెట దాడి చేసి అక్కడి ప్రజల ఆరోగ్య పరిస్థితిపై ఎనలేని దెబ్బకొట్టింది. ఇలాంటి విపత్తునుండి ప్రపంచం బయటపడక ముందే రష్యాలో మరో వింత వ్యాధి అక్కడి ప్రజలను భయపెడుతోంది.

ప్రపంచాన్ని మహమ్మారులు వదలట్లేదు. మొన్న కరోనా, నిన్న ఎబోలా.. నేడు మరోటి. ఇలా ప్రపంచాన్ని ఎదో ఒక వ్యాదితో అతలాకుతలం చేస్తున్నాయి. కరోనాతో ప్రపంచాని అతలాకుతలం చేసిం ది ప్రతీ ఒక్కరికి తెలిసిందే. ఇప్పటికీ ఆ పీడకలనుంచి ఇకా కోలుకోలేదు. ఆ తరువాత ఎబోలా వ్యాధి కొన్ని దేశాలపై ముప్పెట దాడి చేసి అక్కడి ప్రజల ఆరోగ్య పరిస్థితిపై ఎనలేని దెబ్బకొట్టింది. ఇలాంటి విపత్తునుండి ప్రపంచం బయటపడక ముందే రష్యాలో మరో వింత వ్యాధి అక్కడి ప్రజలను భయపెడుతోంది. తాజాగా సైబీరియాలోని ఓ పరిశోధన కేంద్రంలో పనిచేసే ల్యాబ్? టెక్నీషియన్? తెలియని ఇన్ఫెక్షన్?తో మరణించడంతో, అధికారులు ముందు జాగ్రత్త చర్యగా వందల మందిని క్వారంటైన్?లో ఉంచారు. అమెరికా విదేశాంగ శాఖ ఈ వార్తపై స్పం దించింది. ఈ ఇన్?ఫెక్షన్?/ వ్యాధి గురించి కచ్చితమైన సమాచారాన్ని వెంటనే విడుదల చేయాలని మాస్కోను కోరింది.అమెరికా విదేశాంగ శాఖకు చెందిన ఓ అధికారి మీడియాతో మాట్లాడుతూ, ఆగ్నేయ సైబీరి యాలో వెలుగుచూసిన ఈ ఇన్?ఫెక్షన్ వ్యాధి గురించి తమకు సమాచా రం ఉందన్నారు. ఈ పరిస్థితిని అమెరికా వ్యాధి నియంత్రణ, నివార ణ కేంద్రాల(సీడీసీ)తో పాటు ఇతర సంస్థలు నిశితంగా పరిశీలిస్తున్న ట్లు తెలిపారు. మరోవైపు అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ మాజీ అధికారి డాన్ హాఫ్?మెన్ మాట్లాడుతూ, ఈ ఘటనకు సంబంధిం చిన సమాచారాన్ని అమెరికా గూఢచార యంత్రాంగం సేకరిస్తున్న ట్లు తెలిపారు. రష్యాలో అత్యంత ప్రమాదకర ప్లేగ్.. అవుట్ బ్రేక్ అయింది. భయానకంగా విస్తరిస్తోంది. ఓ మరణం సైతం సంభవిం చింది. వందలాదిమంది క్వారంటైన్ లోకి వెళ్లారు డా. ఈ సంఘట నతో ఉలిక్కిపడిందా దేశం. తక్షణ నివారణ చర్యలను తీసుకుం టోంది. అటు అమెరికా సైతం దీనిపై ఆరా తీస్తోంది. ప్లేగ్ అవుట్ వ్యాప్తి చెందిన ఉదంతంపై రష్యాతో సంప్రదింపులు జరుతున్నామని, సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకుంటోన్నామని వైట్ హౌస్ వెల్లడించింది. సైబీరియాలో గల ఓ రహస్య ప్లేగ్ రీసెర్చ్ ల్యాబ్‌లో అనుకోకుండా చోటుచేసుకున్న ప్రమాదం వల్ల ప్లేగ్ అవుట్ బ్రేక్ అయినట్లు రష్యా చెబుతోంది. ఇర్కుట్స్క్ యాంటీ ప్లేగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో పనిచేస్తో న్న సైంటిస్ట్ దారియా షిపిలోవా దీని బారిన పడ్డారు. న్యుమోని యాతో హఠాత్తుగా మరణించారు. ఈ ల్యాబ్ నుంచి అత్యంత ప్రమా దకరమైన లైవ్ బ్యాక్టీరియా బయటకు వచ్చిందనే అనుమానాలతో పందలాది మందిని స్థానిక అధికారులు క్వారంటైన్‌లో ఉంచారు. ప్లేగ్ వ్యాప్తి చెందడానికి కారణం అయ్యే లైవ్ బ్యాక్టీరియా ఉన్న ల్యాబ్ టెస్ట్ ట్యూబ్‌ను ఆ సైంటిస్ట్ ప్రమాదవశాత్తూ పగలగొట్టినట్లు రీసెర్చ్ సెంటర్ ప్రాథమికంగా అంచనా వేసింది. మరణించడానికి కొద్ది గంటల ముందు ఈ విషయాన్ని దారియా స్వయంగా ఆసుపత్రి సిబ్బందికి వివరించినట్లు రష్యా మీడియా తెలిపింది. అప్పటివరకు ఆరోగ్యంగా ఉన్న ఆమె.. టెస్ట్ ట్యూబ్ పగిలిన తర్వాత తీవ్ర అనారో గ్యానికి గురయ్యారు. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌తో ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. రెండు రోజుల్లోనే మరణించారు. మంగోలియా సరిహద్దు కు ఆనుకుని ఉండే బురియాటియాలో ఉంటుందీ రీసెర్చ్ సెంటర్. దీంతో అటు మంగోలియా కూడా నివారణ చర్యలను తీసుకుంటోంది. ఆమె మరణం తరువాత రష్యా ప్రభుత్వం వేగంగా స్పందించింది. కాంటాక్ట్ ట్రేసింగ్‌ను ప్రారంభించింది. దారియాకు ట్రీట్మెంట్ అందించిన ఆసుపత్రి లో దాదాపు 200 మందిని క్వారంటైన్ చేసింది. ఈ రీజియన్ లోని ఆసుపత్రుల్లో ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేసింది. ఈ మరణానికి గల అసలు కారణం న్యుమోనిక్ ప్లేగ్ అని ప్రాథమికంగా నిర్ధారించిందక్కడి ప్రభుత్వం. ఎర్సినియా పెట్టిస్ అనే ప్రమాదకరమైన బ్యాక్టీరియా వల్ల ప్లేగ్ వ్యాధి సంభవించినట్లు తేల్చింది. మధ్య యుగంలో పలువురి ప్రాణాలను బలిగొన్న బ్లాక్ డెత్ మహమ్మారికి ఈ బ్యాక్టీరియానే కారణం. సాధారణం గా ప్లేగ్‌లో బుబోనిక్, న్యుమోనిక్, సెప్టిసిమిక్ అనే వడు రూపాలు ఉంటాయి. వీటిలో శ్వాసకోశ వ్యవస్థపై నేరుగా దాడి చేసే న్యుమోనిక్ ప్లేగ్ అత్యంత వేగంగా వ్యాపిస్తుంది. జ్వరం, శ్వాస ఆడకపోవడం, దగ్గు వంటి ప్రాథమిక లక్షణాలు ఇందులో కనిపిస్తాయి. అదే ఇప్పుడు రష్యాలో అవుట్ బ్రేక్ అయినట్లు వార్తలొస్తోన్నాయి. ఈ నేపథ్యంలో మాస్కో హెల్త్ నిపుణులు రంగంలోకి దిగారు. శానిటేషన్ వింగ్ చీఫ్ డాక్టర్ అన్నా పోపోవా స్వయంగా ఉన్నతాధికారులతో కలిసి సైబీరియా చేరుకుని ఈ ల్యాబ్ ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరుపుతున్నారు. ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలోనే ఉందని, ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మవద్దని కోరారు. సైబీరియాలోని యాంటీ–ప్లేగ్? పరిశోధన ంద్రంలో ఇటీవల ఓ ప్రమాదం జరిగినట్లు సీఎన్ఎస్ వార్త సంస్థ నివేదించింది. ఆ తర్వాత అక్కడ పనిచేసిన ఒక ల్యాబరేటరీ టెక్నీషియన్? తెలియని ఇన్?ఫెక్షన్?తో మరణించారు. ఇర్కుట్స్క్? సమీపంలోని షెలెఖోవ్?లో ఉన్న యాం టీ–ప్లేగ్? రీసెర్చ్? ఇన్?స్టిట్యూట్?లో ఈ ఘటన జరిగిందని రష్యా ప్రభుత్వ వార్త సంస్థ టాస్ పేర్కొంది. మరోవైపు అంటువ్యాధుల పర్యవేక్షణ సంస్థ రోస్పోట్రెబ్నాడ్జోర్? దీనిపై కీలక విషయాలు వెల్లడించింది. సదరు ఉద్యోగి మరణానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని పేర్కొంది.

ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలోనే ఉందని, ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మవద్దని కోరారు. సైబీరియాలోని యాంటీ–ప్లేగ్? పరిశోధన ంద్రంలో ఇటీవల ఓ ప్రమాదం జరిగినట్లు సీఎన్ఎస్ వార్త సంస్థ నివేదించింది. ఆ తర్వాత అక్కడ పనిచేసిన ఒక ల్యాబరేటరీ టెక్నీషియన్? తెలియని ఇన్?ఫెక్షన్?తో మరణించారు. ఇర్కుట్స్క్? సమీపంలోని షెలెఖోవ్?లో ఉన్న యాం టీ–ప్లేగ్? రీసెర్చ్? ఇన్?స్టిట్యూట్?లో ఈ ఘటన జరిగిందని రష్యా ప్రభుత్వ వార్త సంస్థ టాస్ పేర్కొంది. మరో వైపు అంటువ్యాధుల పర్యవేక్షణ సంస్థ రోస్పో ట్రెబ్నాడ్జోర్? దీనిపై కీలక విషయాలు వెల్లడించింది.

ప్రజావాణికి కరువైన స్పందన

- **ఫిర్యాదుదారులు లేక వెలవెలబోతున్న సమావేశ మందిరం**
- **గంటల తరబడి అధికారుల నిరీక్షణ**
- **అవగాహన కల్పించాల్సిన అవసరం**

ప్రజానావ, కారేపల్లి: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి స్పందన కరువవుతోంది. ప్రతి సోమవారం కారేపల్లి ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి దరఖాస్తుదారులు పెద్దగా హాజరుకాకపోవడంతో అధికారులు గంటల తరబడి ఖాళీగా వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంటోంది. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు నాలుగు గంటలపాటు కేటాయించిన సమయంలో ఫిర్యాదులు అందకపోవడంతో అధికారులు తమ విధులను పక్కనపెట్టి నిరీక్షించాల్సి వస్తోంది. ప్రజావాణికి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించాల్సి ఉండగా, ఫిర్యాదుదారులు రాకపోవడంతో కార్యక్రమం పూర్తయ్యే వరకు అక్కడే కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. క్షేత్రస్థాయిలో ప్రజావాణి కార్యక్రమంపై పూర్తిస్థాయి అవగాహన లేకపోవడం, ప్రజలు తమ సమస్యలను సంబంధిత శాఖల అధికారుల వద్దనే పరిష్కరించుకునేందుకు ప్రయత్నించడం వంటి కారణాలతో ప్రజావాణికి హాజరు శాతం తగ్గుతున్నట్లు తెలుస్తోంది.

అమృత్ భారత్‌తో జహీరాబాద్ స్టేషన్‌కు కొత్త రూపు

- **రూ.20 కోట్లతో ఆధునికీకరణ**
- **తుది దశకు చేరుకున్న పనులు**
- **కోట బురుజుల నమూనాతో ఆకట్టుకుంటున్న ముఖద్వారం**

ప్రజానావ, జహీరాబాద్: ఏడు దశాబ్దాల చరిత్ర కలిగిన జహీరాబాద్ రైల్వే స్టేషన్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన అమృత్ భారత్ స్టేషన్ పథకంలో ఎంపికైన ఈ స్టేషన్‌ను రూ.20 కోట్ల వ్యయంతో ఆధునిక హంగులతో అభివృద్ధి చేస్తున్నారు. పనులు తుది దశకు చేరుకోవడంతో ప్రారంభానికి సిద్ధమవు తోంది. దేశవ్యాప్తంగా వెయ్యి రైల్వే స్టేషన్లను ఆధునీ కరించాలనే లక్ష్యంతో కేంద్రం అమృత్ భారత్ స్టేషన్ పథకాన్ని చేపట్టగా, తెలంగాణలో 39 స్టేషన్లకు అవకాశం దక్కింది. ఉమ్మడి మెదక్ జిల్లాలో అతిపెద్ద రైల్వే స్టేషన్‌గా ఉన్న జహీరాబాద్‌కు ఈ పథకంలో చోటు లభించింది. దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని వికారాబాద్–పర్లీ రైలుమార్గంలో జహీరాబాద్ స్టేషన్ కీలకంగా ఉంది. రోజూ 18 ప్రయాణికుల రైళ్లు, 12 సరకు రైళ్లు రాకపోకలు సాగిస్తుండగా, వెయ్యి మందికిపైగా ప్రయాణికులు ఈ స్టేషన్ ద్వారా రాకపోకలు సాగిస్తున్నారు. ఆధునీకరణలో భాగంగా స్టేషన్ ముఖద్వారాన్ని జహీరాబాద్ చరిత్రకు ప్రతీకగా నిలిచే కోట బురుజుల నమూనాలో తీర్చిదిద్దారు. ఎర్ర ఇటుకల కంగురాల తో నిర్మించిన ఆర్చ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుండగా, స్టేషన్ ప్రహరీ గోడను సైతం అదే నమూనాలో నిర్మించి చారిత్రక శోభను తీసుకొచ్చా రు. ప్లాట్‌ఫామ్‌లను పూర్తిగా ఆధునీకరించి యాంటీ స్కిడ్ టైల్స్, విశాలమైన షెల్టర్లు, హైమాస్ట్ లైట్లు, ఎల్ఈడీ డిస్‌ప్లే బోర్డులు, కోచ్ సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం లిఫ్ట్ సదుపాయంతో విశాలమైన ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించారు. నీలం, తెలుపు రంగుల రూఫ్‌తో నిర్మించిన ఈ వంతెన స్టేషన్‌కే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ప్రయాణి కుల కోసం ఎయిర్ కండిషన్ వెయిటింగ్ హాళ్లు, కొత్త టికెట్ కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. దివ్యాంగుల కోసం ర్యాంపులు, ప్రత్యేక మరుగుదొడ్లు, ఉచిత వై–ఫై, సీసీటీవీ నిఘా, పురుషు లు, మహిళలకు ఆధునిక మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలను కల్పిస్తున్నా రు. విశాలమైన పార్కింగ్ ప్రదేశం, గార్డెన్, అప్రోచ్ రోడ్డు విస్తరణ పనులను కూడా చేపట్టారు. దీంతో ఇప్పటివరకు సాధారణ రైల్వే స్టేషన్‌గా ఉన్న జహీరాబాద్.. అమృత్ భారత్ పథకంతో ఆధునిక వస తులతో ముస్తాబై ఈ ప్రాంతంలోనే మోడల్ స్టేషన్‌గా రూపుదిద్దుకుం టోంది. పనులు పూర్తయితే ప్రయాణి కులకు మెరుగైన సౌకర్యాలతో పాటు రైల్వే రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారనున్నాయి.

పత్తి రైతుకు పెట్టుబడి బారెడు.. దిగుబడి మూరెడు

- **ఎల్‌నినో ప్రభావంతో తగ్గిన వర్షాలు.. పెరిగిన ఉష్ణోగ్రతలు**
- **ఎకరానికి రూ.25 వేలకు పైగా ఖర్చు**
- **3–5 క్వింటాళ్ల దిగుబడికే కష్టమే**

ప్రజానావ, నల్లగొండ: సాగునీటి వనరులు అంతంతమాత్రంగానే ఉన్న ఈ ప్రాంతంలో రైతులు ప్రధానంగా వర్షాధారంపైనే ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారు. ఇందులో అధికంగా పత్తి పంటనే సాగు చేస్తుండగా, ఆశించిన స్థాయిలో వర్షాలు కురిస్తే మంచి దిగుబడులు వస్తాయి. అయితే ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో చోటుచేసుకున్న మార్పులు పత్తి రైతులను తీవ్రంగా దెబ్బతీశాయి. వర్షపాతం లోపించడంతోపాటు ఉష్ణోగ్రతలు పెరగడం పత్తి పంటపై ప్రతికూల ప్రభావం చూపింది. గత సీజన్‌తో పోలిస్తే ఈసారి పత్తి చేను పెరుగుదల అంతంతమాత్రంగానే ఉండటంతో దిగుబడి గణనీయంగా

తగ్గే పరిస్థితి కనిపిస్తోంది. సీజన్ ఆరంభంలో కురిసిన వర్షాలను చూసి మే చివరి మాసం నుంచే రైతులు వ్యవసాయ భూములను చదును చేసుకుని పత్తి విత్తనాలు విత్తారు. ఆ తర్వాత కురిసిన తేలికపాటి వర్షాలకు విత్తనా లు మొలకెత్తినా, అనంతరం అనుకూల వాతావరణం లేకపోవడంతో పంట ఆశించిన స్థాయిలో ఎదగలేదు. మరోవైపు ఎరువులు, పురుగు మందులు, కూలీల ఖర్చులు గతంతో పోలిస్తే గణనీయంగా పెరగడంతో రైతులపై పెట్టుబడి భారం మరింత పెరిగింది. ఎకరానికి సుమారుగా రూ.25 వేలకుపైగా పెట్టుబడి ఖర్చు అవుతుండగా, భూమిని కౌలుకు తీసుకుని సాగు చేసే రైతులకు మరో రూ.15 వేల వరకు అదనపు భారం పడుతోంది. ఇంత పెట్టుబడి పెట్టినా వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా మారడంతో పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం పడింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఎకరానికి 3 నుంచి 5 క్వింటాళ్ల పత్తి దిగుబడి కూడా రావడం కష్టమేనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పెట్టుబడితో పోలిస్తే ఆదాయం భారీగా తగ్గి ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి నెలకొంది. జిల్లా వ్యాప్తంగా గత ఖరీఫ్ సీజన్‌లో 5 లక్షల 96 వేల ఎకరాల్లో పత్తి సాగు చేయగా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన భారత పత్తి సంస్థ (సీసీఐ) ద్వారా లక్షా 38 వేల 315 మెట్రిక్ టన్నుల పత్తిని కొనుగోలు చేశారు. ఈ ఏడాది సైతం పత్తి సాగు విస్తీర్ణం దాదాపు అదే స్థాయిలో ఉండగా 5 లక్షల 93 వేల ఎకరాల్లో పంట సాగు చేశారు. అయితే గతేడాదితో పోలిస్తే ఈసారి పంట పెరుగుదల, వాతావరణ పరిస్థితుల ప్రభావంతో దిగుబడి సగం కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు. పెట్టుబడులు పెరిగి దిగుబడులు తగ్గుతున్న నేపథ్యంలో ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకునేందుకు తగిన చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

విద్యార్థులు అర్ధాకలితో ఉండకూడన్నదే లక్ష్యం

- **పాఠశాలల్లో అల్పాహార పథకం ప్రారంభం**

ప్రజానావ, చిన్నచింతకుంట: విద్యార్థులు అర్ధాకలితో పాఠశాలకు హాజరుకాకూడదనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల్లో అల్పా హార పథకాన్ని ప్రారంభించిందని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తెలిపారు. చిన్నచింతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అల్పాహార పథకాన్ని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ప్రారంభిం చి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. కళాశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఖాళీగా ఉన్న కామర్స్ అధ్యాపక పోస్టును భర్తీ చేయాలని విద్యార్థులు ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారితో మాట్లాడి కామర్స్ అధ్యాపకుడిని నియమించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు విద్యతోపాటు పౌష్టికాహారం అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలి

- **3 వేల మంది జనాభాకు వైద్య సౌకర్యాలు కరవు**
- **వ్యాక్సిన్ల కోసం ఇతర గ్రామాలకు వెళ్లాల్సిన దుస్థితి**

ప్రజానావ, మర్రిగూడ: మండల పరిధిలోని నామాపురం గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి నాయకులు ప్రజావాణిలో ఎంపీడీవో వి.హిమ బిందుకు దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 3 వేల మంది జనాభా ఉన్న నామాపురం గ్రామానికి సమీపంలో గిరిజన తండా కూడా ఉందని, గ్రామంలో ఆరోగ్య కేంద్రం అందుబాటులో లేకపోవడంతో అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ప్రైవేటు ఆసుపత్రులు, పట్టణ ప్రాంతా లకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులకు అవసరమైన వ్యాక్సిన్లు వేయించేందుకు అంతంపేట, మర్రిగూడెం గ్రామాలకు వెళ్లాల్సి వస్తోందని, సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు చేస్తే ప్రాథమిక వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చి అత్యవసర సమయాల్లో ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని నామాపురంలో సబ్ సెంటర్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో తహసీల్దార్ కె.రాములు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళ మృతి

- **శ్రీశైలం–హైదరాబాద్ నేషనల్ రహదారిపై ఘటన**
- **మృతురాలి వివరాల కోసం పోలీసుల దర్యాప్తు**

ప్రజానావ, వెల్దండ: గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో గుర్తుతెలియని మహిళ(40) మృతి చెందిన ఘటన వెల్దండ మండలంలో చోటుచేసుకుం ది. శ్రీశైలం–హైదరాబాద్ జాతీయ రహదారిపై మండల కేంద్రం సమీపంలోని మహబూబ్ స్వామి దర్గా వద్ద సోమవారం గుర్తుతెలియని వాహనం ఓ మహిళను ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెం దింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంత రం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి వివరాలు తెలియరావాల్సి ఉండగా, ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కరెంటు కోతలపై రైతుల ఆందోళన

- **చేతికొచ్చిన వరి పంటలు ఎండిపోతున్నాయి**
- **24 గంటల విద్యుత్ ఎక్కడ?**
- **6 గంటలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదంటూ ఆగ్రహం**

ప్రజానావ, మెదక్: చేతికొస్తున్న వరి పంటలు ఎండిపో తుంటే నిరంతర విద్యుత్ కోతలతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం నస్తీపూర్ సబ్‌స్టేషన్ ఎదుట మంగాపూర్ గ్రామ రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. పంట సాగు మొదలైనప్పటి నుంచి పంట చేతికొచ్చే దశ వరకు రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్నటి వరకు యూరియా కోసం రైతులను ఇబ్బందులకు గురిచేసిన ప్రభుత్వం.. ఇప్పుడు చేతికొచ్చిన పంటలను కాపాడుకునేందుకు అవసరమైన విద్యుత్‌ను సక్రమంగా అందించకుండా పంటలు ఎండిపోయే పరిస్థితి తీసుకొస్తోందని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు ఇంతటి కష్టాలు ఎప్పుడూ ఎదురుకాలేదని, ప్రస్తుత పరిస్థితుల్లో ఎందుకు ఇంత అధ్వాన పరిస్థితులు నెలకొన్నాయని ప్రశ్నించారు. ప్రభుత్వం 24 గంటల వ్యవసాయ విద్యుత్ అందిస్తున్నామని చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో కనీసం ఆరు గంటలు కూడా విద్యుత్ సక్రమంగా అందడం లేదని ఆరోపించారు. రాత్రివేళల్లో విద్యుత్ కోతలు విధిస్తూ పగటిపూట విద్యుత్ సరఫరా చేస్తున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ, పగటిపూట కూడా సరఫరా సక్రమంగా ఉండటం లేదన్నారు. విద్యుత్ వచ్చిన సమయంలోనూ తక్కువ వోల్టేజీతో సరఫరా చేస్తుండటంతో మోటార్లు సరిగా పనిచేయక సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చేతికొచ్చిన వరి పంటలను కాపాడుకునేందుకు తక్షణ మే ప్రభుత్వం స్పందించి రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యు త్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కోతలు, తక్కు వ వోల్టేజీ సమస్యను పరిష్కరించకపోతే మండలవ్యాప్తంగా ఆం దోళనలను మరింత ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు.

పాత సర్వే ప్రకారమే కాలువలు నిర్మించాలి

- **కొడంగల్ ఎత్తిపోతల పథకంపై రైతుల పాదయాత్ర**
- **తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత**
- **కొత్త మార్గంతో ఇబ్బందులు తలెత్తుతాయంటూ ఆందోళన**

ప్రజానావ, మహబూబ్‌నగర్: కొడంగల్ ఎత్తిపో తల పథకంలో భాగంగా నారాయణపేట జిల్లా మద్దూరు మండలం దామగాన్‌పూర్ గ్రామంలో పాత సర్వే ప్రకారం కాలువల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ రైతులు సోమవారం పాదయాత్ర నిర్వహించా రు. గ్రామం నుంచి మద్దూరు తహసీల్దార్ కార్యాలయం వరకు పాదయాత్రగా చేరుకున్న రైతులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పాత సర్వే ప్రకారం కాలువలను ఏర్పాటు చేస్తే తమ వ్యవసాయ భూములకు సాగునీరు అందే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం అధికారులు ప్రతిపాదిస్తున్న మార్గంలో కాలువలు నిర్మిస్తే రైతులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాలువల నిర్మాణ మార్గం విషయంలో రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలన చేపట్టాలని కోరారు. పాత సర్వే ప్రకారం కాలువల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుని తమ వ్యవసాయ భూములకు సాగునీరు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. తమ సమస్య పరిష్కారమ య్యే వరకు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతోపాటు అవసరమైన విధంగా తమ ఆందోళనను కొనసాగిస్తామని రైతులు పేర్కొన్నారు.

సర్ ప్రక్రియలో పెండింగ్ నోటీసులు, విచారణలు పండుగకు ముందే పూర్తి చేయాలి

- ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయాదేవి
- అన్ని రికార్డులను రీకన్సైల్ చేసి నిర్ణీత కాలపట్టికను తప్పనిసరిగా పాటించాలి
- ఎక్కువ తొలగింపులు, చేర్పులు నమోదైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేకంగా పరిశీలించాలి
- ప్రతి క్లెయిమ్, అభ్యంతరంపై ఎస్ఓపీ ప్రకారం చర్యలు చేపట్టాలి
- రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించి మినిట్స్ నమోదు చేయాలి
- ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీతో కలిసి సమీక్ష



ప్రజానావ, పెద్దపల్లి : ఎస్ఐఆర్–2026 ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న నోటీసులు, విచారణలను పండుగకు ముందే పూర్తి చేయాలని, నిర్ణీత కాలపట్టికను ఖచ్చితంగా పాటించాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయాదేవి అధికారులను ఆదేశించారు. సోమవారం పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీతో కలిసి ఎస్ఐఆర్–2026 ప్రక్రియపై అధికారులతో ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయాదేవి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయాదేవి మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో అధికారులు చాలా మంచి పని చేస్తున్నారని అభినందించారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న నోటీసులు, విచారణలను పండుగకు ముందే పూర్తి చేయాలని సూచించారు. పండుగ సమయంలో సిబ్బందికి విధుల నిర్వహణలో ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉన్నందున, అప్పటిలోగా పెండింగ్ పనులన్నింటినీ పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

అన్ని రికార్డులను రీకన్సైల్ చేయాలి

ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన అన్ని రికార్డులను తప్పనిసరిగా రీకన్సైల్ చేయాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ సూచించారు. ప్రతి చిన్న క్లెయిమ్, అభ్యంతరంపై కూడా నిర్దేశిత స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ) ప్రకారం చర్యలు చేపట్టాలని తెలిపారు. నిర్ణీత గడువులను ఎట్టి పరిస్థితుల్లోనూ అధిగమించకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ నెల చివరి వారంలో మరోసారి జిల్లాను సందర్శించి ఎస్ఐఆర్ ప్రక్రియలో పనుల పురోగతిని పరిశీలిస్తామని తెలిపారు.

ఎక్కువ తొలగింపులు, చేర్పులున్న పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

ఏయే పోలింగ్ కేంద్రాల్లో ఎక్కువ సంఖ్యలో ఓటర్ల తొలగింపులు, చేర్పులు నమోదయ్యాయో గుర్తించి, ఆయా పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రత్యేకంగా పరిశీలించాలని బి. బాల మాయాదేవి అధికారులను ఆదేశించారు. సంబంధిత వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన చోట్ల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలి. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి రాజకీయ పార్టీలతో అన్ని స్థాయిల్లో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ సూచించారు. ప్రతి సమావేశానికి సంబంధించిన మినిట్స్ కాపీలను తప్పనిసరిగా రికార్డుల్లో నమోదు చేసి భద్రపరచాలని తెలిపారు.

అర్హులైన ఓటర్లను గుర్తించి తుది నివేదికలో పొందుపరుస్తున్నాం

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో గుర్తించిన అన్ని అనామలీలు, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసులు జారీ చేసి, వారి నుంచి అవసరమైన పత్రాలను సేకరిస్తున్నామని తెలిపారు. సేకరించిన పత్రాలు, వివరాలను పరిశీలించి తుది నివేదికలో పొందుపరుస్తున్నామని వివరించారు. ప్రస్తుతం బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల నుంచి అవసరమైన పత్రాలను సేకరిస్తున్నారని తెలిపారు. పత్రాలు అందుబాటులో లేని సందర్భాల్లో కూడా ఓటరు అర్హత కలిగి ఉన్నట్లయితే, నిబంధనలకు అనుగుణంగా అవసరమైన ఇతర పత్రాలను సమర్పించేలా వారికి సహకరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

18 సంవత్సరాలు పూర్తిచేసుకునే వారి నుంచి ఫారం–6 దరఖాస్తుల స్వీకరణ

ఇంటింటి సర్వే సందర్భంగా 2026 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తిచేసుకునే అర్హులైన యువత నుంచి ఫారం–6 దరఖాస్తులను సేకరిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బీఎల్ఓల సంప్రదింపు వివరాలను ఓటర్లకు విస్తృతంగా తెలియజేశామని, ఓటర్లు తమ సందేహాలు, దరఖాస్తులు, అవసరమైన పత్రాల సమర్పణకు సంబంధించి బీఎల్ఓలను సంప్రదించేలా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

మున్సిపల్ ప్రాంతాల్లో వార్డు అధికారులు, ఇతర సిబ్బంది భాగస్వామ్యం

మున్సిపల్ ప్రాంతాల్లో ఎస్ఐఆర్ – 2026 కార్యక్రమా న్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు వార్డు అధికారులు, ఇతర సిబ్బంది కూడా కార్యక్రమంలో భాగస్వాములై పనిచేస్తున్నారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. బీఎల్ఓలకు అవసరమైన సహకారం అందిస్తూ, ఇంటింటి సర్వే, పత్రాల సేకరణ, ఓటర్ల సందేహాల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో సహకరిస్తున్నారని వివరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి దశలో నిబంధనలను పాటిస్తూ, పారదర్శకం గా పనులు చేపట్టాలని, అర్హులైన ఓటర్ల వివరాలు తుది జాబితాలో సక్రమంగా నమోదయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయాదేవి సూచించారు. సమీక్ష సమావేశంలో ఆర్డీవోలు గంగయ్య, సురేష్, సంబంధిత ఎన్నికల అధికారులు, తహసీల్దార్లు, బీఎల్ఓలు, మున్సిపల్ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా కాకా వెంకటస్వామి జయంతి

ప్రజానావ,, గోదావరిఖని: మాజీ కేంద్ర మంత్రి, బహుజన నాయకులు దివంగత గడ్డం వెంకటస్వామి (కాకా) 97వ జయంతి వేడుకలను కాకా అభిమానులు ఘనంగా నిర్వహించారు. పోచమ్మ తల్లి ఆలయం వద్ద పేదలకు అన్నదానం నిర్వహించారు. అనంతరం కాకా విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కాకా వెంకటస్వామి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. పేదల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొగరి తిరుపతి, గొట్టపర్తి నరేష్ గౌడ్, ముఠా సాయి, రమేష్, శివతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాకా అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

భార్య కాపురానికి రావడం లేదని విద్యుత్ టవర్ ఎక్కిన యువకుడు

- అత్తింటి వేధింపులంటూ ఆందోళన
- పోలీసుల హామీతో కిందకు
- స్టేషన్‌లో కౌన్సెలింగ్

ప్రజానావ, వరంగల్: భార్య కాపురానికి రావడం లేదని తీవ్ర మనస్తాపానికి గురైన ఓ యువకుడు విద్యుత్ టవర్ ఎక్కి ఆందోళనకు దిగాడు. పాలకుర్తి మండలం గూడూరు గ్రామ శివారులోని నరసింగాపురం తండాకు చెందిన భూక్యా రవికి రాయపర్తి మండలం జింకురాం తండాకు చెందిన ఓ యువతితో ఏడేళ్ల క్రితం వివాహం జరిగింది. వారికి ఆరు నెలల కుమారుడు ఉన్నాడు. అయితే భార్యను కాపురానికి పంపించే విషయంలో అత్తగారి కుటుంబ సభ్యులు కొన్నేళ్లుగా తనను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని రవి ఆరోపించాడు. ఈ క్రమంలో నాలుగు రోజుల క్రితం తనతో గొడవ పడ్డారని పేర్కొంటూ కొలనుపల్లి శివారులోని విద్యుత్ టవర్ ఎక్కి ఆందోళనకు దిగాడు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని యువకుడితో మాట్లాడారు. సమస్యను పరిష్కరించేలా న్యాయం చేస్తామని హామీ ఇచ్చి అతడిని సముదాయించడంతో రవి విద్యుత్ టవర్ నుంచి కిందకు దిగాడు. అనంతరం యువకుడిని పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి కౌన్సెలింగ్ ఇచ్చారు.

సహారా ఖాతాదారుల సొమ్ము చెల్లించాలి

ప్రజానావ, జమ్మికుంట: సహారా ఖాతాదారుల సొమ్మును వెంటనే చెల్లించాలని రాష్ట్ర సహారా ఖాతాదారులు, కార్యకర్తల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల బాలయ్య డిమాండ్ చేశారు. సోమవారం దుబ్బమల్లన్న స్వామి ఆలయ ప్రాంగణంలో జమ్మికుంట ఖాతాదారులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరణం రవీందర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి మద్దెల రమేష్, ముఖ్య సలహాదారు వెల్పుల బాలరాజు మాట్లాడుతూ ఖాతాదారుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం జమ్మికుంట మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మారెళ్ల ప్రభాకర్, మహిళా అధ్యక్షురాలిగా బొబ్బిలి సునీత, ప్రధాన కార్యదర్శిగా రేపాల శ్రీనివాస్, కోశాధికారిగా దయ్యాల తిరుపతి ఎన్నికయ్యారు.

న్యాయవాదిపై దాడి

- పోలీసుల తీరుపై బార్ ఆగ్రహం
- రెండు రోజులు కోర్టు విధుల బహిష్కరణకు తీర్మానం

ప్రజానావ, సిరిసిల్ల: న్యాయవాది బోదాసు రమేష్‌పై జరిగిన దాడి ఘటనలో పోలీసుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా బార్ అసోసియేషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. సెప్టెంబర్ 23 అర్ధరాత్రి రమేష్ ఇంటి ముందు కారు చెట్టును ఢీకొన్న అనంతరం, సుమారు 20 మంది వ్యక్తులు గుంపుగా వచ్చి ఆయనతో పాటు కుటుంబ సభ్యుల పై దాడి చేసినట్లు అసోసియేషన్ తెలిపింది. ఈ ఘటనలో రమేష్ కుడిచేతికి ఫ్రాక్చర్ అయినట్లు పేర్కొంది. దాడి సమయంలో పలుమార్లు చందుర్తి ఎస్ఐకి ఫోన్ చేసినా స్పందించలేదని, 112కు సమాచారం ఇచ్చినా పోలీసులు సకాలంలో స్పం దించలేదని ఆరోపించింది. ఫిర్యాదుపై జాప్యం, కౌంటర్ కేసు నమోదు తదితర అంశాలపై ఉన్నతాధి కారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. నిరసనగా ఈ నెల 5, 6 తేదీల్లో కోర్టు విధులను బహిష్కరించా లని సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆవునూరి రమాకాంత్ రావు తెలిపారు.

జర్నలిస్టు కాలనీ అభివృద్ధిపై రాజన్న హిల్స్ వెల్ఫేర్ సొసైటీ హర్షం

- ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు సత్కారం

ప్రజానావ, వేములవాడ: వేములవాడలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను రాజన్న హిల్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కొల్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టు కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టు కాలనీకి ఎమ్మెల్యే స్వయంగా విచ్చేసి, అక్కడి సమస్యలను పరిశీలించి, జర్నలిస్టుల సంక్షేమానికి మరిన్ని ప్రోత్సాహకాలు, సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జుట్టు మల్లేశం, రైకనపేట శ్రీనివాస్, కోడం కనకయ్య, సాగర్ల నరేందర్, చీకటిమల్ల చంద్రశేఖర్, తాటిపల్లి నరసింహస్వామి, దూస రాజేందర్, కొల్లూరి సంతోష్, చందనం ప్రవీణ్ లు పాల్గొన్నారు.

రూ.23.35 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

- గోదావరి పుష్కరాల రహదారులు, రిజిస్ట్రార్, తహసీల్దార్ కార్యాలయాలు, ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజానావ, నిర్మల్: జిల్లాలో సుమారు రూ.23.35 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ భవేశ్ మిశ్రాతో కలిసి కలెక్టరేట్ ప్రాంగణంలో శంకుస్థాపనలు చేశారు. గోదావరి పుష్కరాలకు సంబంధించిన రహదారుల నిర్మాణ పనులతోపాటు రిజిస్ట్రార్, తహసీల్దార్ కార్యాలయాలు, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణ పనులకు మంత్రులు శ్రీకారం చుట్టారు. జిల్లాలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్, ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు భవేశ్ మిశ్రా, రాజర్షి షా, హరిత, నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, ఆర్.ఎస్. చిత్రు, చంద్రయ్య, రాములు, డేవిడ్, ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు పటేల్, రామారావు పటేల్, అనిల్ జాదవ్, కోవ లక్ష్మి, ఉట్నూర్ ఐటీడీఏ పీవో మంద మకరందు, సబ్ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రాజన్న ఆలయ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- 80 ఫీట్ల రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్
- విస్తరణ పనుల్లో భాగస్వామ్యం కావడం అదృష్టం
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ప్రజానావ, వేములవాడ: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆలయంలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులు, నిత్యాన్నదాన సత్రం, 80 ఫీట్ల రోడ్డు, బద్ది పోచమ్మ ఆలయం తదితర నిర్మాణ పనులపై సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఆర్‌అండ్‌బీ సీఈ రాజేశ్వర్‌రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పనుల పురోగతిని వివరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పనులపై సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు చరిత్రలో నిలిచిపోయేలా చేపట్టాలని అన్నారు. ప్రస్తుత భక్తుల రద్దీతో పాటు భవిష్యత్‌లో పెరిగే రద్దీకి అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా వసతులు కల్పించాలని సూచించారు. ప్రతి పనికి నిర్దిష్ట గడువు విధించుకుని అధికారులు సమన్వయంతో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజన్న ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, అవసరమైన నిధులు మంజూరు చేస్తూ పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా అధికారులు ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలో ఆధ్యాత్మిక పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతోందన్నారు. 80 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను పూర్తి చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అధికారులు ఈ పనులను తమ బాధ్యతగా భావించి పూర్తిస్థాయిలో నిమగ్నమై వేగంగా పూర్తి చేయాలని సూచించారు. శ్రీ విద్యాశేఖర భారతి స్వామి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా ఆలయ విస్తరణ పనులు చేపట్టాలని అన్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను ప్రతి వారం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామని తెలిపారు. పనుల పురోగతిపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తూ నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేలా అధికారులకు సూచనలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి పనుల్లో అధికారులు భాగస్వా ములు కావడం చిరస్మరణీయంగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వేములవాడ ఆర్డీఓ కేవీబీ కుమారి, ఈఈ భీమ్లానాయక్, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ రమాదేవి, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ ఎం.శ్రీనివాస్, ఆలయ ఈఈ రాజేష్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్, వీటీడీవీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు

- బాలికల విభాగంలో కొత్తగూడెం..
- బాలుర విభాగంలో నల్గొండ జట్ల విజయం
- విజేతలకు బహుమతులు అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- క్రీడాకారులతో కలిసి సరదాగా కబడ్డీ ఆడిన మంత్రి, విప్

ప్రజానావ, వేములవాడ: దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాలబాలికల కబడ్డీ పోటీలు అట్టహాసంగా ముగిశాయి. నాలుగు రోజులపాటు జరిగిన ఈ పోటీల్లో రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన సుమారు 1,300 మంది క్రీడాకారులు, కోచ్‌లు, సహాయక సిబ్బంది పాల్గొన్నారు. ఫైనల్ మ్యాచ్‌లను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వీక్షించారు.బాలికల విభాగం ఫైనల్‌లో కొత్తగూడెం జిల్లా జట్టు ఖమ్మం జిల్లా జట్టుపై విజయం సాధించి విజేతగా నిలిచింది. బాలుర విభాగంలో నల్గొండ జిల్లా జట్టు వసపర్తి జట్టుపై గెలుపొంది ప్రథమ స్థానాన్ని దక్కించుకుంది. అనంతరం విజేత జట్లకు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో కలిసి మంత్రి, విప్ సరదాగా కబడ్డీ ఆడి ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణను క్రీడల్లో అగ్రగామి రాష్ట్రంగా నిలిపేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు, సీఎం కప్ ద్వారా గ్రామస్థాయి నుంచి క్రీడా ప్రతిభను గుర్తించడం వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని మంత్రి పేర్కొన్నారు. యువత సెల్‌ఫోన్లలో స్క్రీన్ గేమ్‌లకు పరిమితం కాకుండా మైదానాల్లో క్రీడల్లో పాల్గొనాలని, మత్తు పదార్థాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా చిన్నప్పటి నుంచే పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించాలని కోరారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాజన్న సన్నిధిలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం వేములవాడకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచిందన్నారు. నాలుగు రోజులపాటు పండుగ వాతావరణంలో పోటీలు జరిగాయని తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి క్రీడాకారులు, కోచ్‌లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారని చెప్పారు. సీఎం కప్ ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లాలో సుమారు 42 రకాల క్రీడల్లో పోటీలు నిర్వహించి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికితీసినట్లు ఆది శ్రీనివాస్ తెలిపారు. మట్టిలో మాణిక్యాల్లాంటి క్రీడాకారులను గుర్తించి వారికి సరైన శిక్షణ, అవకాశాలు కల్పించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా చేయడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. బాలుర విభాగంలో విజేతగా నిలిచిన నల్గొండ, బాలికల విభాగంలో విజయం సాధించిన కొత్తగూడెం జట్లకు ఆయన అభినందనలు తెలిపారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడిని అభినందిస్తూ.. గెలుపోటములు సహజమని, ఓటమిని అనుభవంగా తీసుకుని మరింత పట్టుదలతో సాధన చేయాలని సూచించారు. కబడ్డీ పోటీల విజయవంతానికి సహకరించిన రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్, వేములవాడ మున్సిపల్ పాలకవర్గం, ప్రజాప్రతినిధులు, కోచ్‌లు, ఫిజియోలు, పోలీసు, వైద్య శాఖల అధికారులు, క్రీడాభిమానులు, నిర్వాహకులకు ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తూం మధు, కౌన్సిలర్లు, నాయకులు, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసాచారి సేవలు మరువలేనివి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

ప్రజానావ, సిరిసిల్ల : ముఖ్య ప్రణాళిక అధికారి పీబీ శ్రీనివాసాచారి సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కొనియాడారు. ముఖ్య ప్రణాళిక అధికారి, ఇంచార్జి డీపీఆర్ఓగా పీబీ శ్రీనివాసాచారి ఉద్యోగ విరమణ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కార్యక్ర మాన్ని సోమవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరై మాట్లాడారు.ముఖ్య ప్రణాళిక అధికారి పీబీ శ్రీనివాసాచారి ప్రణాళిక విభాగంలో దాదాపు 38 ఏండ్ల పాటు సేవలు అందించారని వివరించా రు. స్థానిక సంస్థల ఎన్నికలు, జన గణన, మహా శివరాత్రి ఇలా ప్రతి పనిని ఒక ప్రణాళిక ప్రకారం పూర్తి చేశా రని కొనియాడారు. అలాగే ఇంచార్జి డీపీఆర్ఓగా సైతం ఉత్తమ సేవలు అందించారని గుర్తు చేశారు. ఉద్యోగ విరమణ తరువాత కాలం ఎక్కువగా కుటుం బానికి, సమాజానికి కేటాయించా లని సూచిం చారు. ఆయన అందించిన సేవలు ఎప్పటికీ గుర్తు ఉంటాయని పేర్కొన్నారు. అనంత రం శ్రీనివాసా చారి దంపతులను శాలువాలతో సన్మానించి.. సేవలను కొనియాడారు. ఇక్కడ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అష్జల్ బేగం పాల్గొన్నారు.

మమత వైద్య రికార్డుల లీక్‌పై ఆస్పత్రులకు న్యాయ నోటీసులు

- ఎస్ఎస్‌కేఎం, బంగుర్ న్యూరోసైన్సెస్ ఆస్పత్రులకు మమత న్యాయవాది నోటీసు
- రికార్డులు సువేందు అధికారికి ఎలా చేరాయో చెప్పాలని డిమాండ్

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి సంబంధించిన వైద్య రికార్డుల వ్యవహారం రాజకీయంగా, న్యాయపరంగా చర్చనీయాంశంగా మారింది. 2021లో నందిగ్రామ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో మమత కాలికి గాయమైన ఘటనకు సంబంధించిన వైద్య రికార్డులను అనుమతి లేకుండా బహిర్గతం చేశారన్న ఆరోపణలపై ఆమె తరఫు న్యాయవాది ఆర్కా నాగ్ ఎస్ఎస్‌కేఎం ఆస్పత్రి, బంగుర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూరోసైన్సెస్‌కు న్యాయ నోటీసులు జారీ చేశారు. ఇటీవల పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి ఓ విలేకరుల సమావేశంలో మమతకు కాలులో ఫ్రాక్చర్ కాలేదని ఆరోపిస్తూ, రేడియాలజీ విభాగం జారీ చేసినట్లు పేర్కొంటున్న వైద్య నివేదికను మీడియాకు చూపించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల సమయంలో మమత నకిలీ వైద్య నివేదిక ఆధారంగా కాలికి గాయం అయినట్లు ప్రచారం చేసుకున్నారని, అప్పటి వ్యవహారంలో వాస్తవాలను బయటపెడతామని అధికారి వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో మమత న్యాయవాది బంగుర్ ఆస్పత్రి డైరెక్టర్, ఎస్ఎస్‌కేఎం సూపరింటెండెంట్‌కు ఈమెయిల్ ద్వారా నోటీసులు పంపారు. తమ క్లయింట్‌కు సంబంధించిన 2021 నాటి వైద్య రికార్డులు సువేందు అధికారి వద్దకు ఎలా చేరాయో వివరణ ఇవ్వాలని నోటీసులో కోరారు. వైద్య రికార్డులను అధికారికంగా సేకరించి ఉన్నప్పటికీ వాటిని బహిరంగంగా వెల్లడించడం సముచితం కాదని న్యాయవాది పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం బహిర్గతమైన వైద్య రికార్డులు అసలైనవేనా, లేక వాటిలో ఏమైనా మార్పులు జరిగాయా అనే విషయాన్ని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నోటీసు ప్రతిని రాష్ట్ర ఆరోగ్యశాఖ ప్రధాన కార్యదర్శికి కూడా పంపించారు. దీంతో మమతకు 2021లో చికిత్స అందించిన సందర్భానికి సంబంధించిన వైద్య రికార్డుల వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది.

క్షణికావేశంలో పిల్లలను కొట్టి చంపిన తల్లిదండ్రులు

ప్రజానావ, ముంబై: మహారాష్ట్రలోని అహల్యానగర్ జిల్లాలో క్షణికావేశంలో జరిగిన రెండు వేర్వేరు ఘటనల్లో తల్లిదండ్రుల చేతిలో ఓ యువకుడు, ఓ బాలిక మృతి చెందారు.గుణవాడి శివారులో మద్యపానంపై జరిగిన గొడవలో తల్లిదండ్రులు కర్రతో కొట్టడంతో ప్రవీణ్ ప్రకాష్ లాండేజ్ (25) మృతి చెందాడు. అనంతరం మృతదేహాన్ని పొలంలోకి తీసుకెళ్లి దహనం చేసినట్లు పోలీసులు తెలిపారు. తండ్రి ప్రకాష్ లాండేజ్, తల్లి ఆశా లాండేజ్‌లను అదుపులోకి తీసుకున్నారు.మరో ఘటనలో గోదోలి ప్రాంతంలో టీవీ, మొబైల్ ఫోన్ వినియోగంపై తండ్రితో జరిగిన వాగ్వాదంలో 17 ఏళ్ల బాలిక తలపై బ్యాట్‌తో కొట్టడంతో మృతి చెందింది. తండ్రి పురుషోత్తం సంపత్ కదమ్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆశ్రమ పాఠశాలలో 82 మంది విద్యార్థుల జుట్టు సగం కత్తిరింపు

ప్రజానావ, ముంబై: మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా చిమూర్ తాలూకా జంబూల్‌ఘాట్ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో 82 మంది విద్యార్థుల జుట్టును సగం కత్తిరించిన ఘటన కలకలం రేపింది. శనివారం ఉదయం విద్యార్థులు ఆడుకుంటున్న సమయంలో వారు అల్లరి చేస్తున్నారన్న ఆగ్రహంతో సూపరింటెండెంట్ ప్రశాంత్ మెష్రామ్ ఆదేశాలతో జుట్టును ట్రిమ్మర్‌తో సగం కత్తిరించినట్లు సమాచారం. విద్యార్థుల వింత హెయిర్‌కట్ ఫొటోలు వైరల్ కావడంతో తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్ గిరి సూపరింటెండెంట్‌కు షోకాజ్ నోటీసు జారీ చేశారు. అనంతరం శనివారం రాత్రి 11 గంటల నుంచి ఆదివారం ఉదయం 4 గంటల వరకు విద్యార్థుల జుట్టును మళ్లీ కత్తిరించారు. సోమవారం గిరిజన అభివృద్ధి శాఖ అధికారులు పాఠశాలకు చేరుకుని విచారణ చేపట్టారు. విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యానే జుట్టు కత్తిరించామని, ఎలాంటి దురుద్దేశం లేదని సూపరింటెండెంట్ వివరణ ఇచ్చారు. అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

భారత్–అమెరికా వాణిజ్య చర్చలకు బ్రేక్

- తుది దశకు చేరాక చర్చల్లో ప్రతిష్టంభన
- వాణిజ్య లోటు తగ్గించుకునేందుకు అమెరికా ఒత్తిడి
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ: భారత్, అమెరికా మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న వాణిజ్య ఒప్పంద చర్చలు దాదాపు తుది దశకు చేరుకున్నప్పటికీ, ప్రస్తుతం ప్రతిష్టంభనలో ఉన్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం భారత్‌కు అనుకూలంగా ఉండటంతో.. వాణిజ్య లోటును తగ్గించుకునేందుకు అమెరికా తీవ్రంగా ప్రయత్నిస్తోందని చెప్పారు. ఢిల్లీలో సోమ వారం జరిగిన 'మ్యూనిచ్ లీడర్స్ మీటింగ్ 2026'లో ఆమె మాట్లాడుతూ.. వాణిజ్య ఒప్పందంపై ఇరు దేశాలు సుదీర్ఘంగా చర్చలు జరిపాయని తెలిపారు. అయితే ప్రస్తుతం ఇరుపక్షాలూ ఇచ్చిపుచ్చుకునే ధోరణికి మించి చర్చలను ముందుకు తీసుకెళ్లడం కష్టంగా మారిందని పేర్కొన్నారు. అయినప్పటికీ చర్చలను కొనసాగించేందుకు ఉన్న అవకాశాలను ఇరు దేశాలు అన్వేషిం చవచ్చని అన్నారు. భారత్‌తో వాణిజ్యం కారణంగా కొన్నేళ్లుగా తమకు నష్టం జరుగుతోందన్న అమెరికా ఆందోళన చర్చల్లో స్పష్టంగా ప్రతిబింబి స్తోందని సీతారామన్ చెప్పారు. ఫిబ్రవరి 2026లో ప్రకటించిన మధ్యంతర వాణిజ్య ఒప్పంద ముసాయిదా ఆధారంగానే ఇరు దేశాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని వివరించారు. కాగా, భారత్–యూరోపియన్ యూని యన్ (ఈయూ) మధ్య ఇటీవల కుదిరిన వాణిజ్య ఒప్పందాన్ని సీతారామన్ విజయవంతమైన ఉదాహరణగా పేర్కొన్నారు. యూరోపియన్ కమిషన్ అధ్యక్షుడు అభివర్ణించినట్లుగా ఇది 'తల్లి లాంటి ఒప్పందం' అని వ్యాఖ్యానిం చారు. ఒప్పందంలో భాగంగా భారత్ 92.5 శాతం టారిఫ్ లైన్లను, 97 శాతం వాణిజ్య విలువను అందుబాటులోకి తెస్తే.. ఈయూ 97 శాతం టారిఫ్ లైన్లను, 99 శాతం వాణిజ్య విలువను విముక్తం చేసిందని తెలిపారు.

కాంగో నదిలో పడవల ఢీ.. 30 మంది మృతి

- పడవల్లో పదుల సంఖ్యలో ప్రయాణికులు
- పలువురు గల్లంతు.. మృతుల సంఖ్య పెరిగే అవకాశం

కిన్షాసా: ఆఫ్రికా దేశమైన కాంగో ప్రజాస్వామ్య గణతంత్రంలో ఘోర పడవ ప్రమాదం చోటుచేసుకుంది. కాంగో నదిలో రెండు మోటారు పడవలు ఢీకొన్న ఘటనలో 30 మంది మృతి చెందగా, పదుల సంఖ్యలో ప్రయాణికులు గల్లంతయ్యారు. ఉబాంగి నుంచి దేశ రాజధాని కిన్షాసాకు ఒక పడవ, కిన్షాసా నుంచి లూకోలెలాకు మరో పడవ ప్రయాణిస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. ప్రయాణికులతో నిండిన రెండు పడవలు ఒక్కసారిగా ఢీకొనడంతో నదిలో హాహాకారం నెలకొంది. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు సహాయక, గాలింపు చర్యలు చేపట్టారు. ప్రమాదంలో పలువురు మృతి చెందడంతోపాటు మరికొందరు గల్లంతైన ట్లు అధికారులు నిర్ధారించారు. నదిలో ప్రవాహం వేగంగా ఉండటంతో గల్లంతైన వారి ఆచూకీ కనుగొనడం సహాయక బృందాలకు సవాల్‌గా మారింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. ఓవర్‌లోడింగ్, పడవ సిబ్బంది నిర్లక్ష్యం, సాంకేతిక లోపాలు లేదా ఇతర కారణాల వల్ల ఈ ప్రమాదం జరిగిందా అనే కోణంలో అధికారులు విచారణ జరుపుతున్నారు. రెండు పడవలు ఎందుకు ఢీకొన్నాయనే దానిపై పూర్తిస్థాయి స్పష్టత రావాల్సి ఉంది. కాంగో నదిలో భద్రతా ప్రమాణాలు సక్రమంగా పాటించకపోవడం, పడవల్లో అధిక సంఖ్యలో ప్రయాణికులను తరలించడం వంటి కారణాలతో ఇలాంటి ప్రాణాంతక ప్రమాదాలు తరచూ చోటుచేసుకుంటున్నాయని అధికారులు పేర్కొన్నారు.

వణికిస్తున్న అనుమానాస్పద వైరస్

- రష్యా ల్యాబ్‌లో గుర్తుతెలియని ఇన్ఫెక్షన్?
- ఒకరు మృతి, వందలమంది క్వారంటైన్
- అప్రమత్తమైన అమెరికా, ప్రపంచ దేశాలు

న్యూఢిల్లీ: రష్యాలో కొత్త ఇన్‌ఫెక్షన్ భయాలు చెలరేగాయి. సైబీరియాలోని ఓ పరిశోధన కేంద్రంలో పనిచేసే ల్యాబ్ టెక్నీషియన్ తెలియని ఇన్ఫెక్షన్‌తో మరణించడంతో, అధికారులు ముందు జాగ్రత్త చర్యగా వందల మందిని క్వారంటైన్‌లో ఉంచారు. అమెరికా విదేశాంగ శాఖ ఈ వార్తపై స్పందించింది. ఈ ఇన్‌ఫెక్షన్/ వ్యాధి గురించి కచ్చితమైన సమాచా రాన్ని వెంటనే విడుదల చేయాలని మాస్కోను కోరింది. అమెరికా విదేశాంగ శాఖకు చెందిన ఓ అధి కారి మీడియాతో మాట్లాడుతూ, ఆగ్నేయ సైబీరియా లో వెలుగుచూసిన ఈ ఇన్‌ఫెక్షన్ గురించి తమకు సమాచారం ఉందని అన్నారు. ఈ పరిస్థితిని అమెరికా వ్యాధి నియంత్రణ, నివారణ కేంద్రాల(సీడీసీ)తో పాటు ఇతర సంస్థలు నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ మాజీ అధికారి డాన్ హాఫ్‌మెన్ మాట్లాడుతూ, ఈ ఘటనకు సంబంధించిన సమాచారాన్ని అమెరికా గూఢచార యంత్రాంగం సేకరిస్తున్నట్లు తెలిపారు. సైబీరియాలోని యాంటీ–ప్లేగ్ పరిశోధన కేంద్రంలో ఇటీవల ఓ ప్రమాదం జరిగినట్లు సీఎనఎన్ వార్త సంస్థ నివేదించింది. ఆ తర్వాత అక్కడ పనిచేసిన ఒక ల్యాబరేటరీ టెక్నీషియన్ తెలియని ఇన్‌ఫెక్షన్‌తో మరణించారు. ఇర్కుట్స్క్ సమీపంలోని షెలెఖోవ్‌లో ఉన్న యాంటీప్లేగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఈ ఘటన జరిగిందని రష్యా ప్రభుత్వ వార్త సంస్థ టాస్ పేర్కొంది. మరోవైపు అంటువ్యాధుల పర్యవేక్షణ సంస్థ రోస్పోట్రెబ్నాడ్జోర్ దీనిపై కీలక విషయాలు వెల్లడించింది. సదరు ఉద్యోగి మరణానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని పేర్కొంది. అతనికి న్యుమెనియా లాంటి లక్షణాలు మాత్రం కనిపించా యని, అయితే ఆ వ్యాధి లేదా ఇన్‌ఫెక్షన్ ఏమిటో ఇంకా నిర్ధరణ చేయాల్సి ఉందని పేర్కొంది. ఇర్కుట్స్క్, షెలెఖోవ్? నగరాల్లో పారిశుద్ధ్యం లేక అంటువ్యాధులు బాగా ప్రబలుతున్నాయని రోస్పోట్రెబ్నాడ్జోర్ పేర్కొంది.

న్యూమోనిక్ ప్లేగ్?

ఏది ఏమైనప్పటికీ, ల్యాబ్ ఉద్యోగి మృతి కేసులో తాము ప్రత్యేక ప్రొటోకాల్‌లను అమలు చేస్తున్నట్లు తెలిపింది. అయితే న్యూమోనిక్ ప్లేగ్ సంభవించి ఉండవచ్చనే ఆందోళనలు చెలరేగాయి. మరణించిన ల్యాబ్ టెక్నీషియన్ ఒక 28 ఏళ్ల మహిళ అని, ఆమె బహుశా ప్లేగ్ వ్యాధితో మరణించి ఉంటుందని బురియాటియా రిపబ్లిక్ నాయకుడు అలెక్సీ సిడెనోవ్ పేర్కొన్నారు. ప్లేగ్ వ్యాధి వ్యాపిస్తోం దని వార్తల నేపథ్యంలో, ప్రధాన వైద్యాధికారులతో స్థానిక అంటువ్యాధుల నివారణ మండలి అత్యవసర సమావేశం నిర్వహించింది. ఆ తర్వాత ఇర్కుట్స్క్ గవర్నర్ ఇగోర్ కోబ్జెన్? మాట్లాడుతూ, ప్రజలు ఆందోళన చెందవద్దని, ప్రశాంతంగా ఉండాలని కోరారు. షెలెఖోవ్ పరిసర ప్రాంతాల్లో అదనపు భద్రతా చర్యలు ఏర్పాటు చేశామని చెప్పారు. మరో వైపు ఇన్‌ఫెక్షన్ ప్రబలిన పరిశోధన కేంద్రానికి సమీ పంలో ఉన్న అల్యూమినియం కర్మాగారం తమ సిబ్బందిని ముఖానికి మాస్కులు ధరించాలని ఆదేశిం చింది. సదరు కర్మాగారం అధిపతి ఆర్టెమ్ ఫోమినిఖ్ మాట్లాడుతూ, ఈ ఇన్‌ఫెక్షన్ వ్యాప్తిపై దేశంలో ఊహాగానాలు, రూమర్లు, పరస్పర విరుద్ధంగా ఉన్న నివేదికలు ప్రచారంలో ఉన్నాయని అన్నారు. ప్రజలు వాటిని నమ్మవద్దని, ప్రశాంతంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాదు మరణించిన ల్యాబ్ టెక్నీషియన్‌తో సన్నిహితంగా ఉన్న వారందరినీ వైద్యుల పర్యవేక్షణలో ఉంచారని, ప్రస్తుతం వారిలో ఎలాంటి వ్యాధి లక్షణాలు కనిపించలేదని ఆయన అన్నారు.

ఇరాన్–అమెరికా సంఘర్షణలతోనే ఇంధన సంక్షోభం

- సవాళ్లను అధిగమిస్తామనే నమ్మకం ఉంది
- భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ వెల్లడి



న్యూఢిల్లీ: అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరల పెరుగుదలపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ స్పందించారు. బ్యారెల్‌కు 100 డాలర్లను మించి ముడి చమురు ధరలు పెరిగాయి. ఈ ప్రభావం పెట్రోల్, డీజిల్ ధరలపై పడుతోంది. ఇప్పటికే ప్రైవేట్ ఇంధన సరఫరా సంస్థ నయరా ఎనర్జీ ఇటీవల పెట్రోల్, డీజిల్ ధరలను పెంచింది. లీటర్ పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 పెంచింది. దీంతో రానున్న రోజుల్లో ప్రభుత్వ రంగ ఆయిల్ కంపెనీలు కూడా ఇంధన ధరలను పెంచుతాయనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. చమురు ధరలు 100 డాలర్లను దాటినప్పుడు పరిస్థితులు సాధారణంగా ఉన్నాయని చెప్పలేమని వ్యాఖ్యానించారు. ఇరాన్–అమెరికా మధ్య సంఘర్షణల ప్రభావం వల్లే ఇంధన సంక్షోభం నెలకొందని అన్నారు. "క్రూడ్ ఆయిల్ ధరలు అస్థిరతతో కొనసాగుతున్నాయి. చమురు ధరలలో భారీ పెరుగుదల మార్కెట్ అనిశ్చితికి ప్రతిబింబంగా చెప్పవచ్చు. కొనసాగుతున్న సంఘర్ష ణల మధ్య ప్రపంచ ఆర్థిక వ్యవస్థ సాధారణ స్థితికి చాలా దూరంలో ఉంది. బ్యారెల్‌కు 100 డాలర్ల కంటే ఎక్కువ ముడి చమురు ధరలు సూచిస్తున్నాయి. ధరలు ఇంకా సాధారణ స్థితికి రాలేదు. ఇరాన్–అమెరికా మధ్య ఘర్షణ ప్రభావాన్ని కేవలం ఆర్థిక కోణంలోనే చూడకూడదు. ఇంధన సరఫరాకు అంతరాయం వల్ల సామాన్య కుటుంబాలు, ఉపాధి, జీవనోపాధిపై ప్రత్యక్షంగా ప్రభావం పడుతుంది. మనకు ఏమాత్రం సంబంధం లేని సంఘర్షణల వల్ల మూల్యం చెల్లిస్తున్నాం. ఇంధనం, వాణిజ్య రాకపోక లను పునరుద్ధరించాలని భారతదేశం కోరుతుంది" అని జైశంకర్ పేర్కొన్నారు. ఈ పరిస్థితి నుండి వెలు వడే ఎలాంటి ఫలితమైనా అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ఉంటుందని జైశంకర్ నొక్కి చెప్పారు. ప్రపంచ ఇంధన మార్కెట్లు, అంతర్జాతీయ వాణిజ్యం పై ఇరాన్ సంఘర్షణ విస్తృత ప్రభావంపై ఆందోళన లు తీవ్రమవుతున్న నేపథ్యంలో జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీ యాంశంగా మారాయి. కాగా ఇంధన ధరలపై పెరు గుదలపై వాహనదారుల్లో ఆందోళన వ్యక్తమవు తోంది. పెట్రోల్, డీజిల్ పెరుగుదల రవాణ రంగంపై పడుతోంది. రవాణ ఖర్చులు పెరగడం వల్ల నిత్యావస రుకుల ధరలు కూడా పెరుగుతున్నాయి. ఇది సామాన్యులపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపిస్తుంది.

మమ్మల్ని ఎవరూ పెళ్లి చేసుకోవడం లేదు సార్!

- సీఎం ఎదుట గోడు వెళ్లబోసుకున్న యువ రైతు
- కర్ణాటకలో చర్చనీయాంశంగా వింత విజ్ఞప్తి

మైసూరు: కర్ణాటకలో ఓ యువరైతు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు చేసిన ఓ విజ్ఞప్తి ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. గ్రామాల్లో యువ రైతులకు పెళ్లిళ్లు కావడం లేదని, ఈ తీవ్రమైన సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన కోరడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ సంభాషణకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మైసూరు జిల్లాలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఓ యువరైతు, తమ గోడును నేరుగా డీకే శివకుమార్ ముందుంచారు. గ్రామాల్లో యువకులకు సొంత ఇళ్లు, పొలాలు ఉండి, కష్టపడి పనిచేస్తున్నా పెళ్లిళ్లు కావడం లేదు. అమ్మాయిలు, వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఉద్యోగులు, ఎక్కువ జీతం వచ్చే వారినే కోరుకుంటున్నారు. దీంతో 30, 40 ఏళ్లు దాటినా చాలా మంది బ్రహ్మచారులుగానే మిగిలిపోతున్నారు. ఈ మానసిక వేదనతో కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు గ్యారంటీలు ఇచ్చినట్లే, మా పెళ్లిళ్ల సమస్యను ఆరో గ్యారంటీగా భావించి పరిష్కరించాలి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యువరైతు వినతికి డీకే శివకుమార్ మొదట ఆశ్చర్యపోయినా, ఆ తర్వాత అతడు చెప్పేది శ్రద్ధగా విన్నారు. సభలో కొందరు నవ్వడంతో, ఇది నవ్వుకోవాల్సిన విషయం కాదని, తీవ్రమైన సామాజిక సమస్య అని వారికి సూచించారు. మారుతున్న సామాజిక ప్రాధాన్యతలు, పట్టణ జీవనశైలి ప్రభావం, ఉద్యోగాల స్వరూపం వంటివి వివాహ నిర్ణయాలను ప్రభావితం చేస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వీడియో వైరల్ కావడంతో, వ్యవసాయంపై యువతలో తగ్గుతున్న ఆసక్తి, గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు వంటి అంశాలపై విస్తృత చర్చ జరుగుతోంది. మంచి ఆస్తులున్న భూస్వాములకు కూడా ఇలాంటి ఇబ్బందులు తప్పడం లేదని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

బ్రిటిష్ ఎయిర్‌వేస్ విమానంలో ఎమర్జెన్సీ

- 37 వేల అడుగుల నుంచి 9 వేల అడుగులకు దించిన పైలట్లు

న్యూఢిల్లీ: లండన్ నుంచి షికాగో వెళ్తున్న బ్రిటిష్ ఎయిర్‌వేస్ బీఏ295 విమానంలో సోమ వారం అత్యవసర పరిస్థితి తలెత్తింది. ఐర్లాండ్ మీదుగా ప్రయాణిస్తున్న సమయంలో పైలట్లు 7700 ఎమర్జెన్సీ కోడ్‌ను యాక్టివేట్ చేశారు. అనంత రం విమానాన్ని 37 వేల అడుగుల ఎత్తు నుంచి సుమారు 9 వేల అడుగులకు కిందకు దించారు. ఫ్లైట్‌రాడార్24 వివరాల ప్రకారం.. విమానం ఒక్కసారిగా 28 వేల అడుగుల మేర కిందకు దిగడంతో ఉత్కంఠ నెలకొంది. 7700 కోడ్‌ను సాంకేతిక సమస్య, వైద్య అత్యవసర పరిస్థితి తదితర సాధారణ ఎమర్జెన్సీల సమయంలో ఉపయోగిస్తారు. అయితే బీఏ295లో అత్యవసర పరిస్థితికి కారణాన్ని బ్రిటిష్ ఎయిర్‌వేస్ వెల్లడించలేదు. విమానం తదుపరి ప్రయాణానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇటీవల ఫ్లైదుబాయ్ ఎఫ్‌జెడ్1073 విమానంలో 7700, 7500 కోడ్‌లు యాక్టివేట్ అయిన ఘటనతో బీఏ295 ఘటనకు ఎలాంటి సంబంధం ఉన్నట్లు ఆధారాలు లేవు.

మహిళలపై నేరాలను అరికట్టండి

- శిక్షలతో దుండగులకు వణుకు పుట్టాలి
- సామాజిక వ్యతిరేక శక్తుల్లో భయం సృష్టించాలి
- ఢిల్లీ పోలీసులకు సుప్రీంకోర్టు కీలక సూచన
- ఢిల్లీ–ఎన్‌సీఆర్‌లో అత్యాచార ఘటనలపై విచారణ

న్యూఢిల్లీ: మహిళలపై నేరాలకు పాల్పడే సామాజిక వ్యతిరేక శక్తుల మనసుల్లో భయాన్ని సృష్టించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నేరం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే, నేరాలు జరగకుండా నివారించ డమే అత్యంత ముఖ్యమని ఢిల్లీ పోలీసులకు హితవు పలికింది. ఇటీవల ఢిల్లీ–జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్)లో వరుసగా చోటుచేసు కున్న అత్యాచార ఘటనలపై సుమోటోగా విచారణ చేపట్టిన ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా పోలీసుల పనితీరుపై పలు సూచనలు చేసింది. విచారణ సందర్భంగా జస్టిస్ పార్థివాలా మాట్లాడుతూ.. "మహిళలపై దాడులకు పాల్పడాలనుకునే దుండగులకు తాము పట్టుబడితే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందనే భయం ఉండాలి. అలాంటి వాతావరణాన్ని మీరు కల్పించాలి" అని పోలీసులను ఆదేశించారు. నేరాలను అరికట్టేందుకు నివారణ చర్యలను మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా న్యాయస్థానం నొక్కి చెప్పింది. ఢిల్లీలో మహిళల భద్రతకు సంబంధించి పలు నిర్దిష్ట ఆదేశాలను ధర్మాసనం జారీ చేసింది. సమస్యాత్మక ప్రాంతాల్లో బీట్ పెట్రోలింగ్‌ను సమర్థవం తంగా నిర్వహించాలని, వెలుతురు సరిగా లేని ప్రదేశాలను గుర్తించి వెంటనే లైటింగ్ సౌకర్యం మెరుగుపరచాలని సూచించింది. అలాగే, నిఘా వ్యవస్థలను పటిష్ఠం చేయాలని తెలిపింది. దుండగు లు, పోకిరీలు ఎక్కువగా గుమికూడే అక్రమ తినుబండారాల కేంద్రాలు, మద్యం దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ముఖ్యంగా విద్యాసంస్థల సమీపంలో అమ్మాయిల ను వేధించే వారిపై ఉక్కుపాదం మోపాలని స్పష్టం చేసింది. దేశ రాజధాని పరిధిలో మైనర్లపై జరిగిన లైంగిక దాడులతో సహా వరుస అత్యాచార ఘటనల నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ కేసును సుమోటోగా విచారణకు స్వీకరించింది. గతంలో కూడా కోర్టు మహిళల భద్రతపై ఆడిట్ నిర్వహించాలని, ఇతర తాత్కాలిక చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. తాజా విచారణలో తీసుకున్న చర్యలపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని ఢిల్లీ పోలీసులను ధర్మాసనం ఆదేశించింది.

యూపీ నుంచి రాజ్యసభకు బీజేపీ ఎనిమిది మంది అభ్యర్థులు

- కుల, సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యం
- హరిదీప్ సింగ్ పురి, బీఎల్ వర్మ, స్మృతి ఇరానీలకు చోటు దక్కని జాబితా

లక్నో: రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో ఉత్తరప్ర దేశ్ నుంచి భారతీయ జనతా పార్టీ ఎనిమిది మంది అభ్యర్థులను ప్రకటించింది. ధర్మపాల్ సింగ్, రాధా కాంత్ ఓజా, ప్రకాశ్ పాల్, విద్యాసాగర్ సోంకర్, గోపీ కృష్ణ పాండే, ప్రియాంక సింగ్ రావత్, రామ్ ప్రతాప్ సింగ్ చౌహాన్, శ్రుతి గంగ్వార్‌లను రాజ్యసభ అభ్యర్థులుగా పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ ఖరారు చేసింది. అభ్యర్థుల ఎంపికలో కుల, సామాజిక, ప్రాంతీయ సమీకరణాలకు ప్రాధాన్యం ఇచ్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మొత్తం పది రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్న నేపథ్యంలో బీజేపీ ఏడు స్థానాలను సులభంగా గెలుచుకునే పరిస్థితిలో ఉంది. ఎనిమిదో స్థానాన్ని దక్కించుకో వాలంటే మాత్రం పోటీ తప్పనిసరి కానుంది. అధికారికంగా ప్రకటించి న జాబితాలో కేంద్ర మంత్రి హరిదీప్ సింగ్ పురికి చోటు దక్కకపోవడం గమనార్హం. అలాగే కేంద్ర సహా య మంత్రి బీఎల్ వర్మ పేరు కూడా లేదు. బీజేపీ నాయకురాలు, మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ పేరు కూడా జాబితాలో కనిపించలేదు. మరోవైపు మాజీ ఎంపీ ప్రియాంక సింగ్ రావత్, శ్రుతి గంగ్వార్ లకు అవకాశం కల్పిస్తూ ఇద్దరు మహిళలను అభ్యర్థు లుగా ఎంపిక చేశారు. ఉత్తరప్రదేశ్ నుంచి ఖాళీ అవుతున్న పది రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగ నున్న నేపథ్యంలో బీజేపీ ఎనిమిది మంది అభ్యర్థుల ను బరిలోకి దింపింది. సమాజ్‌వాదీ పార్టీ ఇప్పటికే రెండు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా, మిగిలిన స్థానాల కోసం పోటీ ఆసక్తికరంగా మారింది. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో బీజేపీకి ఉన్న సంఖ్యాబలంతో తొలి ఏడు స్థానాలపై స్పష్టమైన అధిక్యం ఉండగా, ఎనిమిదో స్థానానికి మాత్రం ఇతర పార్టీల మద్దతు, ఓట్ల సమీకరణాలు కీలకం కానున్నాయి.

ఏఐపై ట్రంప్ కొత్త టాస్క్‌ఫోర్స్

'సూపర్ ఇంటెలిజెన్స్ ఫోర్స్' ఏర్పాటు.. జే క్లేటన్‌కు బాధ్యతలు

న్యూయార్క్: కృత్రిమ మేధ రంగంలో అమెరికా ఆధిపత్యాన్ని కొన సాగించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'సూపర్ ఇంటెలి జెన్స్ ఫోర్స్'ను ఏర్పాటు చేశారు. జాతీయ గూఢచారి విభాగం డైరెక్టర్ జే క్లేటన్ దీనికి నాయ కత్వం వహించనున్నారు. ప్రభుత్వ సం స్థలు, ప్రజా ప్రయోజన వర్గాలు, సాంకే తిక నిపుణులు, ఏఐ సంస్థల సహకారం తో ఈ బృందం పనిచేయనుంది. సూపర్ ఇంటెలి జెన్స్ రంగంలో అమెరి కాను అగ్రస్థానంలో నిలపడం, దేశ భద్రతతోపాటు ప్రజల ప్రయోజనా లను కాపాడటం దీని లక్ష్యమని ట్రంప్ తెలిపారు. ఫోర్స్ తన నివేదికను త్రివిధ దళాలతోపాటు అధ్యక్షుడికి సమర్పించనుంది. గతంలో కృత్రిమ మేధపై ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించిన ట్రంప్.. తాజాగా దాని పేరును 'సూపర్ ఇంటెలిజెన్స్ ఫోర్స్'గా మార్చారు.

నవజాత శిశువు గొంతునులిమి హత్య

- ప్రభుత్వ

మెస్సీకి భావోద్వేగ వీడ్కోలు!

• అర్జెంటీనా జెర్సీలో నేడు చివరి మ్యాచ్ • బెనిన్‌తో స్నేహపూర్వక పోరులో దిగనున్న 39 ఏళ్ల స్టార్
• ప్రపంచకప్ సహా ఎన్నో చిరస్మరణీయ విజయాలు • మెస్సీలేని భవిష్యత్తుపై అభిమానుల్లో ఆశావహ దృక్పథం

బ్యూనస్ ఎయిర్స్: అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ అంతర్జాతీయ కెరీర్‌కు మంగళవారం తెరపడనుంది. బ్యూనస్ ఎయిర్స్‌లోని ఎస్టాడియో మాన్యుమెంటల్‌లో బెనిన్‌తో జరిగే స్నేహపూర్వక మ్యాచ్ అర్జెంటీనా తరపున మెస్సీకి చివరి మ్యాచ్ కానుంది. రెండు దశాబ్దాలుగా జాతీయ జట్టుకు అత్యంత కీలక ఆటగాడిగా ఉన్న మెస్సీకి అభిమానులు భావోద్వేగ వీడ్కోలు పలకనున్నారు. 39 ఏళ్ల మెస్సీ అర్జెంటీనా తరపున 2022 ప్రపంచకప్ విజయం, 2014, 2026 ప్రపంచకప్ ఫైనల్స్, 2021, 2024 కోపా అమెరికా టైటిళ్లు, 2008 ఒలింపిక్ స్వర్ణం వంటి ఘనతలు సాధించాడు. జాతీయ జట్టు తరపున 125 గోల్స్‌తో ఆల్‌టైమ్ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మెస్సీ నిష్క్రమణతో అర్జెంటీనా మళ్లీ సుదీర్ఘకాలం ట్రోఫీ కరవును ఎదుర్కొంటుందా అన్న చర్చ మొదలైంది. దీగో మారడోనా అనంతరం 35 ఏళ్లపాటు టైటిల్ కోసం ఎదురుచూసిన పరిస్థితి పునరావృతమవుతుందా అనే ప్రశ్న కూడా అభిమానుల్లో ఉంది.

మెస్సీ లేని లోటు ప్రత్యేకమే

అర్జెంటీనా కోచ్ లియోనెల్ స్కాలోనీ మాట్లాడుతూ.. 'మెస్సీ వదిలి వెళ్తున్న వారసత్వం అసమానం. అతను మైదానంలో ఉండటం ఇచ్చే అనుభూతి ప్రత్యేకం. అలాంటి ప్రభావాన్ని చూపిన మరో ఆటగాడిని నేను చూడలేదు. అతడి లోటు మాకు తప్పకుండా తెలుస్తుంది' అని అన్నారు. అయితే మెస్సీ లేకపోయినా అర్జెంటీనా ఉన్నతస్థాయిలో కొనసాగుతుందని స్కాలోనీ విశ్వాసం వ్యక్తం చేశాడు. మరో నాలుగేళ్లపాటు కోచ్‌గా కొనసాగేందుకు స్కాలోనీ ఒప్పందం పునరుద్ధరణ చర్చలు తుది దశలో ఉన్నాయి. మెస్సీ లేకుండా ఇటీవల జరిగిన రెండు మ్యాచ్‌ల్లో అర్జెంటీనా ఆకట్టుకుంది. బొలీవియాపై 4–0, బుర్కినా ఫాసోపై 7–0 విజయాలు సాధించింది. ఎమిలియానో మార్టినెజ్, క్రిస్టియన్ రొమెరో, ఎంజో ఫెర్నాండెజ్, లౌటారో మార్టినెజ్ వంటి సీనియర్ ఆటగాళ్లతో పాటు నికోలస్ పాజ్, ఫ్రాంకో మస్తాంటువోనో, జియాన్లూకా ప్రెస్టియాన్నీ, లియోనెల్ ఫ్లోరెస్ వంటి యువ ఆటగాళ్లు కొత్త ఆశలు రేకెత్తిస్తున్నారు. కేవలం రెండు నెలల క్రితమే ప్రొఫెషనల్ అరంగేట్రం చేసిన బోకా జూనియర్స్ యువ ఆటగాడు ఫ్లోరెస్ ఇప్పటికే జాతీయ జట్టులో చోటు దక్కించుకున్నాడు.

మెస్సీ.. మరో పది మంది కాదు

అభిమానులు కూడా మెస్సీ అనంతర అర్జెంటీనాపై ఆశావహంగా ఉన్నారు. 'ఇది నాయకత్వ మార్పు దశ. ఇక మెస్సీ, మరో పది మంది అన్నట్టుగా కాకుండా, మొత్తం జట్టుగా ఆడాలి' అని అభిమాని క్రిస్టియన్ వెర్సాయెస్ పేర్కొన్నాడు. అతని కుమారుడు రామిరో.. యువ ఆటగాళ్ల రాకతో కొత్త తరం సిద్ధంగా ఉందని, నికో పాజ్ భవిష్యత్తు స్టార్‌గా ఎదగగలదని అన్నాడు. కోమో తరపున ఆడుతున్న పాజ్ ఇటీవల బుర్కినా ఫాసోపై గోల్ కూడా చేశాడు. మెస్సీ 2005 లో జాతీయ జట్టు అరంగేట్రం చేసినప్పుడు ధరించిన నంబర్ 19 జెర్సీతో మ్యాచ్‌కు వచ్చిన 10 ఏళ్ల ఉజ్జీ రివెరో.. ఇక మెస్సీ అర్జెంటీనా తరపున ఆడకపోవడం బాధగా ఉందన్నాడు. మరో అభిమాని వాలెంటినా గాగో మాత్రం మెస్సీ లేకుండా అర్జెంటీనాను చూడటానికి ఉత్సాహంగా ఉన్నానని, తన అభిమాన ఆటగాడు లౌటారో మార్టినెజ్ అని చెప్పింది. బుర్కినా ఫాసోపై గోల్ చేసిన ఇంటర్ మిలాన్ కెప్టెన్ లౌటారో మార్టినెజ్ 42 గోల్స్‌తో అర్జెంటీనా ఆల్‌టైమ్ అత్యధిక గోల్ స్కోరర్ల జాబితాలో మూడో స్థానానికి చేరాడు. మెస్సీ లేని అర్జెంటీనా అసలు పరీక్ష 2028 కోపా అమెరికాలో ఎదురుకానుంది.

ఇక లాస్ ఏంజెల్స్ లక్ష్యం!

• ఆసియా క్రీడల విజేతగా 2028 ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించిన భారత హాకీ జట్టు
• మరో 18 నెలల సమయం • ఎల్‌ఏకు విలువైన సమయం

న్యూఢిల్లీ: ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం సాధించి 2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించిన భారత పురుషుల హాకీ జట్టు.. ఇక తన తదుపరి లక్ష్యంపై దృష్టి సారించింది. ఆసియా క్రీడల్లో విజయానంతరం లభించిన సుమారు 18 నెలల సమయాన్ని సమర్థంగా వినియోగించుకుని ఒలింపిక్స్‌కు పటిష్ఠంగా సిద్ధం కావాలని కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, అతని సహచరులు భావిస్తున్నారు. నాగోయాలో స్వర్ణం సాధించడం పట్ల హర్మన్‌ప్రీత్ సంతోషం వ్యక్తం చేశాడు. అయితే మ్యాచ్ స్కోరుతో సంబంధం లేకుండా ప్రణాళిక ప్రకారం ఆడటం, శిక్షణపై దృష్టి పెట్టాలని ఆటగాళ్లకు పదేపదే గుర్తుచేశామని చెప్పాడు. ''పతకంతో తిరిగి రావడం చాలా సంతోషంగా ఉంది. ఇక చెప్పడానికి ఇంకేమీ లేదు. స్కోరు ఎలా ఉన్నా ఒత్తిడికి లోనుకాకుండా ప్రక్రియ, శిక్షణపైనే దృష్టి పెట్టాలి'' అని పేర్కొన్నాడు. ఆసియా క్రీడల స్వర్ణంతో ఒలింపిక్స్ బెర్త్ ఖరారు కావడం భారత జట్టుకు కీలక ప్రయోజనమని హర్మన్‌ప్రీత్ అన్నాడు. లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు ముందు తగినంత సమయం లభించిందని, ఈ వ్యవధిని సద్వినియోగం చేసుకుని ఒలింపిక్స్‌తో పాటు మధ్యలో జరిగే అన్ని మ్యాచ్‌ల్లోనూ మెరుగైన ప్రదర్శన ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పాడు.

పాక్‌పై సెమీస్.. ఉత్కంఠ

పాకిస్థాన్‌తో జరిగిన సెమీఫైనల్లో భారత్ తీవ్రంగా పోరాడాల్సి వచ్చింది. కొన్ని తప్పిదాలు చేసినప్పటికీ చివరి వరకు ఒత్తిడిని తట్టుకుని విజయం సాధించామని హర్మన్‌ప్రీత్ తెలిపాడు. చివరి నిమిషంలో లభించిన గోల్ కీలకంగా మారిందని, అయితే రక్షణ విభాగంలో మొత్తం జట్టు సమష్టిగా మంచి ప్రదర్శన కనబరిచిందని చెప్పాడు. వెటరన్ మిడ్‌ఫీల్డర్ మన్‌ప్రీత్ సింగ్ కూడా పాకిస్థాన్ స్ట్రైకర్ల సామర్థ్యం కారణంగా సెమీఫైనల్ కఠినంగా సాగిందని అన్నాడు. తమ తప్పిదాలను పాక్ ఆటగాళ్లు సద్వినియోగం చేసుకున్నారని, అయితే తాము పూర్తిస్థాయిలో ఆడితే విజయం సాధించగలమన్న నమ్మకం మొదటి నుంచీ ఉందని పేర్కొన్నాడు.

ప్రపంచకప్ తర్వాత అసలు లక్ష్యం ఇదే

ఫార్వర్డ్ మన్‌దీప్ సింగ్ మాట్లాడుతూ.. ప్రపంచకప్ తర్వాత ఆసియా క్రీడలపైనే ప్రధానంగా దృష్టి పెట్టామని చెప్పాడు. ప్రపంచకప్‌లో పతకం సాధించలేకపోయినందుకు బాధ ఉన్నప్పటికీ, ఆసియా క్రీడల్లో విజయం సాధించి లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు అర్హత పొందడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశాడు.

వైభవ్ జట్టుతో ఎక్కువ సమయం గడపాలి

• ఆడే అవకాశం రాకపోయినా అనుభవజ్ఞులతో కలిసి నేర్చుకోవడం కీలకం
• భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్

లక్నో: టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ జట్టుతో మరింత సమయం గడపాలని భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ సూచించాడు. మ్యాచ్ ఆడే అవకాశం లభించకపోయినా.. జట్టుతో ప్రయాణించడం, డ్రెస్సింగ్ రూమ్‌లో అనుభవజ్ఞులతో కలిసి ఉండటం, వారి ఆటను గమనించడం వైభవ్ ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నాడు. వెస్టిండీస్‌తో మంగళవారం ఇక్కడ జరిగే తొలి టీ20కి ముందు మోర్కెల్ మీడియాతో మాట్లాడాడు. వైభవ్‌లో ప్రతిభకు కొదవ లేదని మోర్కెల్ అన్నాడు. 'నాణ్యమైన ఆటగాళ్లతో కలిసి ఎక్కువ సమయం గడపడం, అత్యున్నత ప్రమాణాలతో శిక్షణ పొందడం అతడి క్రికెట్‌కు ఎంతో మేలు చేస్తుంది. మ్యాచ్ ఆడే సమయం తక్కువైనా.. బస్సులో, డగౌట్‌లో, హోటల్‌లో అనుభవజ్ఞులతో కలిసి ఉండటం, వారు ఇన్నింగ్స్‌ను ఎలా సిద్ధం చేసుకుంటారో గమనించడం అతడికి కీలకం' అని పేర్కొన్నాడు. యువ ఆటగాళ్లకు సరైన వాతావరణం కల్పించడం, ప్రశ్నలు అడిగేలా ప్రోత్సహించడం, నేర్చుకునే అవకాశాలు కల్పించడం జట్టు బాధ్యత అని మోర్కెల్ చెప్పాడు.

మంగళవారం మ్యాచ్‌లో భారత తుది జట్టుపై మోర్కెల్ స్పష్టత ఇవ్వలేదు. ఆసియా క్రీడల్లో అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ ఓపెనర్లుగా ఆడినప్పటికీ.. వెస్టిండీస్‌తో తొలి టీ20లో అభిషేక్‌తో పాటు సంజూ శాంసన్ ఓపెనింగ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే జట్టు కూర్పుపై సోమవారం రాత్రే నిర్ణయం తీసుకుంటామని మోర్కెల్ చెప్పాడు. ఆసియా క్రీడల నుంచి ఆటగాళ్లు తిరిగి రావడంతో కొందరు రెండు రోజుల క్రితమే భారత్‌కు చేరుకున్నారని, ప్రయాణ అలసట, జెట్‌లాగ్ నుంచి కోలుకోవాల్సి ఉందని తెలిపాడు.

బలమైన బెంచ్ కావాలి

భారత జట్టు ప్రధాన లక్ష్యం మ్యాచ్‌లు గెలవడంతో పాటు బలమైన బెంచ్ బలాన్ని తయారు చేయడమేనని మోర్కెల్ పేర్కొన్నాడు. గత రెండేళ్లుగా భారత ఆటగాళ్లు అద్భుతంగా రాణిస్తున్నారని, అవకాశాలు దక్కిన యువకులు తమను తాము నిరూపించుకున్నారని చెప్పాడు. మరింత మంది ఆటగాళ్లకు భారత జెర్సీతో ఆడే అనుభవం కల్పించడం భారత క్రికెట్‌కు ఎంతో ఉపయోగకరమని అన్నాడు. స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ తిరిగి మంచి ఫామ్‌లోకి రావడం శుభవార్త అని మోర్కెల్ అన్నాడు. బౌలర్లకు కొన్నిసార్లు రిథమ్ అందుకోవడానికి సమయం పడుతుందని, అయితే కుల్దీప్ భారీ మ్యాచ్ విన్నర్ అని ప్రశంసించాడు. ప్రస్తుతం అతడు ఆత్మవిశ్వాసంతో బౌలింగ్ చేస్తున్నాడని తెలిపాడు. గాయంతో కొంతకాలం జట్టుకు దూరమైన పేసర్ మయాంక్ యాదవ్ తిరిగి రావడం మంచి అవకాశమని మోర్కెల్ చెప్పాడు. మరో పేసర్ ప్రిన్స్ యాదవ్ నెట్ బౌలర్ గా మొదలై ఇప్పుడు భారత జట్టులోకి రావడం అతడి కష్టపడి పనిచేసే తత్వానికి నిదర్శనమని ప్రశంసించాడు.

నవీ ముంబై ఎయిర్‌పోర్టుకు రవాణా విస్తరణ

• నేటి నుంచి ఈ–బస్సులు.. 4,689 వాహనాలతో భూతల రవాణా
• రెండు విమానాశ్రయాల మధ్య గంటకోసారి ఉచిత షటిల్ సేవ

ముంబై: శీతాకాల విమాన షెడ్యూల్ నేపథ్యంలో నవీ ముంబయి అంతర్జాతీయ విమానాశ్రయం (ఎన్‌ఎంఐఏ) భూతల రవాణా సదుపాయాలను విస్తరిస్తోంది. అక్టోబర్ 25 నుంచి మార్చి 27 వరకు శీతాకాల షెడ్యూల్ అమల్లో ఉండనున్న నేపథ్యంలో బస్సులు, ట్యాక్సీలు, ఆటోలు, కార్ రెంటల్స్, షటిల్ సేవలను పెంచుతున్నట్లు విమానాశ్రయ సంస్థ తెలిపింది. ఎంఎస్ఆర్‌టీసీ అక్టోబర్ 7 నుంచి ఈ–శివై ఎలక్ట్రిక్ బస్సులను దాదర్, బోరివలీ, పుణెకు నడపనుంది. చార్జీలు వరుసగా రూ.170, రూ.210, రూ.450. పుణెకు రోజుకు రెండు సర్వీసులు ఉంటాయి. థానే, నాసిక్‌కు నవంబర్ మధ్యలోగా సేవలు ప్రారంభించాలని యోచిస్తున్నారు. అక్టోబర్ 10 నుంచి 40 వాహనాలతో భారత్ ట్యాక్సీ సేవలు అందుబాటులోకి రానున్నాయి. చాలో బస్ ద్వారా మారోల్, బాంద్రా, దాదర్, కొలాబాకు రోజుకు 21 సర్వీసులు నడుస్తున్నాయి. ఎన్ఎంఎంటీ టెర్మినల్–1 నుంచి ఏడు మార్గాల్లో బస్సులను నడుపుతోంది. రెండు విమానాశ్రయాల మధ్య ప్రయాణికుల కోసం గంటకోసారి ఉచిత ఇంటర్–ఎయిర్‌పోర్ట్ షటిల్ సర్వీసు కూడా ఉంటుంది. యాప్ ఆధారిత ట్యాక్సీలు, కార్ రెంటల్స్, ఆటోలు, బస్సులతో కలిపి మొత్తం భూతల రవాణా సామర్థ్యాన్ని 4,689 వాహనాలకు పెంచుతున్నారు. విమానాశ్రయం రైల్వే స్టేషన్లు, అటల్ సేతు, ప్రధాన రహదారులు, మెట్రోతో అనుసంధానమై ఉంది. ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ మౌలిక సదుపాయాల విస్తరణకు ఏటీజీఎల్‌తో కలిసి పనిచేస్తున్నట్లు సంస్థ వెల్లడించింది.

ఐసీఐసీఐ లైఫ్ ఇన్సూరెన్స్‌గా ఐసీఐసీఐ ప్రుడెన్షియల్

ముంబై: ప్రైవేట్ రంగ బీమా సంస్థ ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ పేరును 'ఐసీఐసీఐ లైఫ్ ఇన్సూరెన్స్'గా మార్చుకుంది. ప్రుడెన్షియల్ పీఎల్‌సీ సంస్థలో ప్రమోటర్‌గా కొనసాగడం నిలిపివేసిన నేపథ్యంలో ఈ రీబ్రాండింగ్ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ సోమవారం ప్రకటించింది. బ్రాండ్ పేరుతో పాటు కొత్త ట్యాగ్‌లైన్‌ను కూడా సంస్థ ప్రకటించింది. ఇకపై 'హర్ కల్ ఆసాన్' అనే ట్యాగ్‌లైన్‌తో కార్యకలాపాలు కొనసాగించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది.

పెన్షన్ ఫండ్ వ్యాపారంలోకి బీవోబీ

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ బ్యాంక్ ఆఫ్ బరోదా పెన్షన్ ఫండ్ వ్యాపారంలోకి అడుగుపెట్టింది. దీర్ఘకాలిక నిధుల నిర్వహణ వ్యాపారంలోకి ప్రవేశించిన రెండో ప్రభుత్వ రంగ బ్యాంకుగా బ్యాంక్ ఆఫ్ బరోదా నిలిచింది. ఈ కార్యక్రమం బ్యాంకు ప్రస్థానంలో కీలక మైలురాయిగా నిలుస్తుందని బ్యాంకు సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ దేవదత్త చంద్ర పేర్కొన్నారు.

2030 నాటికి 100 కోట్ల మంది 5జీ వినియోగదారులే లక్ష్యం

• భారత్‌లో అత్యంత వేగంగా 5జీ విస్తరణ
• కేంద్ర టెలికం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా

న్యూఢిల్లీ: దేశంలో 5జీ సేవల వినియోగాన్ని భారీగా పెంచాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం 50 కోట్ల మంది 5జీ వినియోగదారులు ఉండగా.. 2030 నాటికి ఈ సంఖ్యను 100 కోట్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర టెలికం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా సోమవారం వెల్లడించారు. కౌటిల్య ఎకనామిక్ ఎన్‌క్లేవ్‌లో మాట్లాడిన సింధియా.. భారత్‌లో 2022 అక్టోబర్‌లో 5జీ సేవలు ప్రారంభమయ్యాయని తెలిపారు. కేవలం 23 నెలల్లోనే 5 లక్షల బేస్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దేశంలోని 99.9 శాతం జిల్లాలకు 5జీ అనుసంధానం కల్పించామని, 86 శాతం జనాభాకు 5జీ సేవలు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా 5జీ నెట్‌వర్క్ విస్తరణ భారత్‌లో జరుగుతోందని అన్నారు.

డిజిటల్ చెల్లింపులకు వెన్నెముక

5జీ సాంకేతికత యంత్రాలను కృత్రిమ మేధస్సుతో అనుసంధానిస్తూ డిజిటల్ లావాదేవీలకు మరింత ఊతమిస్తోందని సింధియా చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న రియల్ టైమ్ డిజిటల్ చెల్లింపుల్లో భారత్ వాటా దాదాపు 49 శాతంగా ఉందన్నారు. ప్రతి క్యూఆర్ కోడ్ చెల్లింపు వెనుక టెలికం నెట్‌వర్క్‌లు, డిజిటల్ గుర్తింపుల వ్యవస్థ పనిచేస్తున్నాయని వివరించారు. ప్రతి గ్రామ పంచాయతీకి 100 ఎంబీపీఎస్ వేగంతో బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ అందించేందుకు ప్రభుత్వం రూ.16 బిలియన్ డాలర్ల విలువైన 'భారత్‌నెట్' కార్యక్రమాన్ని చేపట్టిందని మంత్రి తెలిపారు. మూడు, నాలుగు గ్రామాల సమూహంగా ఉండే ప్రతి గ్రామ పంచాయతీకి ఈ సదుపాయాన్ని విస్తరించనున్నట్లు చెప్పారు.

మోసాల కట్టడికి సంచార్ సాథీ

డిజిటల్ మోసాలను అరికట్టేందుకు 'సంచార్ సాథీ' వేదికను ఉపయోగిస్తున్నట్లు సింధియా తెలిపారు. ఈ యాప్‌ను ఇప్పటివరకు 30 కోట్ల మంది డౌన్‌లోడ్ చేసుకున్నారని చెప్పారు. అనుమానాస్పద కనెక్షన్లను గుర్తించి ఫిర్యాదు చేయడంతో పాటు మోసాలకు పాల్పడే అనుమానాస్పద మొబైళ్లను బ్లాక్ చేస్తున్నట్లు వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత 'ఆస్టా' వ్యవస్థ ద్వారా మోసాలకు పాల్పడే అవకాశం ఉన్న 88 లక్షల మొబైల్ ఫోన్లను డిస్‌కనెక్ట్ చేసినట్లు వెల్లడించారు.

సొంత 4జీ స్టాక్.. త్వరలో 5జీ

పౌరుల ప్రయోజనాలను కాపాడటం కూడా డిజిటల్ విస్తరణలో కీలక బాధ్యత అని మంత్రి పేర్కొన్నారు. ఆర్థిక మోసాల నుంచి ప్రజలను రక్షించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన ఫైనాన్షియల్ ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్‌ను అన్ని బ్యాంకింగ్ సంస్థలు అమలు చేస్తున్నాయని తెలిపారు. దేశీయంగా అభివృద్ధి చేసిన 4జీ స్టాక్‌ను దేశవ్యాప్తంగా లక్ష టవర్లలో అమలు చేశామని, త్వరలోనే 5జీ స్టాక్‌ను కూడా విస్తరించనున్నట్లు సింధియా చెప్పారు.

జీఎస్టీ కౌన్సిల్ భేటీ మళ్లీ వాయిదా

• అక్టోబర్ 7న జరగాల్సిన 57వ సమావేశం 8కి మార్పు

న్యూఢిల్లీ: వస్తు సేవల పన్ను (జీఎస్టీ) కౌన్సిల్ 57వ సమావేశం మరోసారి వాయిదా పడింది. అక్టోబర్ 7న జరగాల్సిన సమావేశాన్ని అక్టోబర్ 8కి మార్చినట్లు జీఎస్టీ కౌన్సిల్ సెక్రటేరియట్ సోమవారం కార్యాలయ మెమోరాండంలో వెల్లడించింది. 'అనివార్య కారణాల' వల్ల సమావేశ తేదీని మార్చినట్లు పేర్కొంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన, రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో కూడిన జీఎస్టీ కౌన్సిల్ గురువారం సమావేశం కానుంది. జీఎస్టీ రిజిస్ట్రేషన్, రిటర్నుల దాఖలు, రిఫండ్ ప్రక్రియల్లో మార్పులపై సమావేశంలో చర్చించనున్నారు. జీఎస్టీ వివాదాల పరిష్కారానికి విధానపరమైన సంస్కరణలు, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ ప్రవాహాన్ని మెరుగుపరిచే చర్యలను కూడా పరిశీలించనున్నారు. పన్ను అనుసరణకు పడే సమయం, వ్యయాన్ని తగ్గించడం ఈ మార్పుల ప్రధాన ఉద్దేశంగా ఉండనుంది. జీఎస్టీ నేరాలను నేరపూరిత పరిధి నుంచి తప్పించేలా విస్తృత ప్రక్రియాపరమైన సంస్కరణలను కౌన్సిల్ పరిశీలించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. జీఎస్టీ అధికారులకు ఉన్న అరెస్టు అధికారాలను తొలగించడం, ఈ–కామర్స్ సరఫరాదారులు సహా వ్యాపార సంస్థలకు పన్ను అనుసరణను మరింత సులభతరం చేయడం వంటి ప్రతిపాదనలపైనా చర్చ జరిగే అవకాశం ఉందని పేర్కొన్నాయి.

రెండోసారి తేదీ మార్పు

57వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం తేదీని మార్చడం ఇది రెండోసారి. తొలుత సెప్టెంబర్ 12న సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. అయితే అదే తేదీన ఢిల్లీలో ప్రారంభమైన బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో సమావేశాన్ని అక్టోబర్ 7కి వాయిదా వేశారు. భారత్ ఆతిథ్యమిచ్చిన బ్రిక్స్ వార్షిక సదస్సు సెప్టెంబర్ 12, 13 తేదీల్లో న్యూఢిల్లీలో జరిగింది.

స్టాక్ మార్కెట్లకు మళ్లీ జోష్

• సెన్సెక్స్ 473 పాయింట్లు అప్.. నిఫ్టీ 22,500 పైన ముగింపు
• చమురు ధరల తగ్గుదల.. అమెరికా ఉద్యోగ గణాంకాలతో పెరిగిన కొనుగోళ్లు

ముంబై: వరుస నష్టాల తర్వాత దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం పుంజుకున్నాయి. చమురు సరఫరాపై ఆందోళనలు తగ్గడం, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు రావడంతో ఇన్వెస్టర్లు మార్కెట్లలో రిస్క్ తీసుకునే ఆసక్తి పెరిగింది. 30 షేర్ల బీఎస్ఈ సెన్సెక్స్ 472.77 పాయింట్లు (0.66 శాతం) లాభపడి 72,382.47 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 722.23 పాయింట్లు ఎగబాకి 72,631.93 వద్ద గరిష్ఠాన్ని తాకింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 133.80 పాయింట్లు (0.60 శాతం) పెరిగి 22,555.75 వద్ద ముగిసింది. సెన్సెక్స్–30లో ఐటీసీ, ఎటర్నల్, భారతి ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, లార్సెన్ అండ్ టూబ్రో షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. హెచ్‌సీఎల్ టెక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, సన్ ఫార్మా, ఇన్ఫోసిస్, ఏషియన్ పెయింట్స్ షేర్లు నష్టపోయాయి.

దిగొచ్చిన ముడిచమురు ధరలు

అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ధర 0.19 శాతం పెరిగి బ్యారెల్‌కు 102.4 డాలర్లకు చేరింది. అయితే ఇటీవలి గరిష్ఠాలతో పోలిస్తే ముడిచమురు ధరలు తగ్గుముఖం పట్టడం ద్రవ్యోల్బణంపై ఒత్తిడి తగ్గుతుందన్న ఆశలను పెంచింది.

మలయాళ సినిమాపై శృతి హాసన్ మనసులో మాట

కోలీవుడ్ స్టార్ హీరోయిన్ శృతి హాసన్ ఇటీవల ఓ కార్యక్రమంలో పాల్గొని మలయాళ చిత్ర పరిశ్రమతో పాటు తన డ్రీమ్ ప్రాజెక్టులపై ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. తనకు మలయాళ సినిమాలంటే ఎంతో ఇష్టమని, ఎప్పటికైనా ఓ మలయాళ చిత్రంలో నటించాలన్నది తన చిరకాల కోరిక అని శృతి హాసన్ తెలిపారు. తాను మలయాళ సినిమాలకు వీరాభిమానినని, అవకాశం దొరికినప్పుడల్లా అక్కడి చిత్రాలను చూస్తుంటానని చెప్పారు. అయితే ఇటీవల ఏ మలయాళ సినిమా చూశారనే విషయాన్ని మాత్రం తనను అడగవద్దంటూ సరదాగా వ్యాఖ్యానించారు. మలయాళ చిత్ర పరిశ్రమలో భాగం కావాలన్న కోరిక చాలాకాలంగా ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఆ అవకాశం రాలేదని పేర్కొన్నారు. అయితే అందుకు సమయం మించిపోలేదని, సరైన కథ, పాత్ర దొరికితే వెంటనే మలయాళ సినిమాలో నటించేందుకు సిద్ధంగా ఉన్నానని శృతి హాసన్ స్పష్టం చేశారు. ప్రస్తుత సినిమా పరిశ్రమలో వస్తున్న మార్పులపై స్పందిస్తూ.. గతంలో అందరి దృష్టి బాలీవుడ్‌పై ఉండేదని, ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని అన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా సినీ అభిమానుల దృష్టి మలయాళ చిత్ర పరిశ్రమ వైపు మళ్లిందని పేర్కొన్నారు. ఇక శృతి హాసన్ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో పవన్ సాధినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఆకాశంలో ఒక తార' చిత్రంలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు. ఫీల్‌గుడ్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాను వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. దీంతో పాటు తమిళంలో విజయ్ సేతుపతి కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'ట్రైన్' చిత్రంలోనూ శృతి హాసన్ నటిస్తున్నారు.

డ్రీమ్ ప్రాజెక్టులపై మిస్కిన్‌కు మోజు లేదు

కోలీవుడ్‌లో తనదైన విభిన్న శైలిలో సినిమాలను తెరకెక్కిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు మిస్కిన్.. తన భవిష్యత్తు ప్రాజెక్టులు, ఇప్పటికే పూర్తయిన చిత్రాల విడుదలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన దర్శకత్వంలో రూపొందిన 'పిశాచి–2', 'ట్రైన్' సినిమాల చిత్రీకరణ పూర్తయి చాలాకాలం అవుతున్నప్పటికీ.. వివిధ కారణాలతో ఇప్పటికీ విడుదలకు నోచుకోలేదు. అయితే ఈ రెండు చిత్రాల విడుదల విషయంలో తాను ప్రస్తుతం ఎలాంటి ఆందోళన చెందడం లేదని మిస్కిన్ స్పష్టం చేశారు. ఆ సినిమాల పనులు ఎప్పుడో పూర్తయ్యాయని, వాటి గురించి ఇప్పుడు తాను ఆలోచించడం లేదని తెలిపారు. మరోవైపు నటుడు నరైన్‌తో 'అంజాతే–2' తెరకెక్కించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ఆ తర్వాత 'ఇచ్చె' పేరుతో మరో కథ సిద్ధంగా ఉందని, ప్రస్తుతం దానికి మరింత మెరుగులు దిద్దుతున్నట్లు వెల్లడించారు. అలాగే మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి కోసం త్వరలో ఓ కథ రాయబోతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం తన దగ్గర ఏకంగా 26 కథలు సిద్ధంగా ఉన్నాయని మిస్కిన్ పేర్కొన్నారు. తన డ్రీమ్ ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ.. గతంలో లోకనాయకుడు కమల్ హాసన్ కోసం ఓ కథ రాశానని, అప్పట్లో అదే తన కలల ప్రాజెక్ట్‌గా భావించానని గుర్తుచేసుకున్నారు. అయితే కొన్ని కారణాలతో కమల్ హాసన్‌తో మనస్పర్థలు, సమస్యలు తలెత్తడంతో ఆ ప్రాజెక్ట్‌ను పూర్తిగా పక్కన పెట్టినట్లు చెప్పారు. ఆ సమయంలో తనకు ఓ విషయం అర్థమైందని, బహుశా ఆ ప్రాజెక్ట్ కేవలం తన ఊహలో మాత్రమే డ్రీమ్ ప్రాజెక్ట్‌గా ఉండి ఉంటుందని భావించినట్లు తెలిపారు. ఇప్పుడు మాత్రం తనకు ఎలాంటి భారీ డ్రీమ్ ప్రాజెక్టులు లేవని మిస్కిన్ స్పష్టం చేశారు.

'వారణాసి' యాక్షన్.. మామూలుగా ఉండదు!

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి వారసుడిగా సినీ రంగంలోకి అడుగుపెట్టిన ఎస్.ఎస్. కార్తికేయ.. నిర్మాతగానూ తనదైన ముద్ర వేయడానికి సిద్ధమవుతున్నారు. ఆయన ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన తాజా చిత్రం 'డోంట్ ట్రబుల్ ద ట్రబుల్' ప్రస్తుతం థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శితమవుతూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న కార్తికేయ.. తన తండ్రి ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'వారణాసి'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'వారణాసి'లోని యాక్షన్ సన్నివేశాలు మామూలుగా ఉండవని, ఇప్పటివరకు ప్రేక్షకులు చూడని విధంగా ఎంతో క్రేజీగా ఉంటాయని తెలిపారు. 'ఆర్ఆర్ఆర్', 'బాహుబలి' చిత్రాల్లో చూసిన యాక్షన్ తరహాలో 'వారణాసి' యాక్షన్ అస్సలు ఉండదని, పూర్తిగా కొత్త తరహా యాక్షన్‌ను ప్రేక్షకులు చూడబోతున్నారని చెప్పారు. సినిమాలోని ప్రతి యాక్షన్ సీక్వెన్స్ ప్రేక్షకులను సీటు అంచున కూర్చోబెట్టేలా ఉంటుందని కార్తికేయ వెల్లడించారు. ఇదిలా ఉండగా 'వారణాసి' చిత్రీకరణ తుది దశకు చేరుకుందని, మరో నాలుగైదు రోజుల షూటింగ్ మాత్రమే మిగిలి ఉందని తెలిపారు. జనవరి నాటికి పోస్ట్ ప్రొడక్షన్ పనులను సైతం పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించుకున్నట్లు చెప్పారు. ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో మహేష్‌బాబు కథానాయకుడిగా తెరకెక్కుతున్న ఈ భారీ యాక్షన్ అడ్వెంచర్ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న 'వారణాసి' వచ్చే ఏడాది వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

వివాదాస్పద వ్యాఖ్యలపై సంజయ్ దత్ వివరణ

బాలీవుడ్ స్టార్ నటుడు సంజయ్ దత్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీశాయి. దేశంలో ఇకపై తనకు ఎలాంటి శాంతి కనిపించడం లేదని, గతంలో ఉన్న పరిస్థితులు మళ్లీ రావాలని శివుడిని ప్రార్థిస్తున్నానంటూ ఆయన చేసిన వ్యాఖ్యలపై నెటిజన్లు తీవ్ర స్థాయిలో స్పందించారు. సంజయ్ దత్ మాటలను తప్పుబడుతూ పలువురు విమర్శలు చేయడంతో వివాదం మరింత ముదిరింది. ఈ నేపథ్యంలో తాజాగా ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించి తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. తాను ఎవరి మనోభావాలను దెబ్బతీయాలని, ఏదైనా వర్గాన్ని లేదా సంస్థను అవమానించాలనే ఉద్దేశంతో ఆ వ్యాఖ్యలు చేయలేదని స్పష్టం చేశారు. తాను పాల్గొన్న కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలు పూర్తిగా స్క్రిప్టెడ్ సంభాషణలో భాగమని, వాటిని సరదాగా, హాస్య ధోరణిలోనే చెప్పానని సంజయ్ దత్ వెల్లడించారు. తన కెరీర్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చిన 'మున్నాభాయ్' చిత్రాల్లోని 'గాంధీగిరి' స్ఫూర్తితోనే ఆ మాటలు మాట్లాడానని, సమాజంలో ప్రేమ, ఆప్యాయత, ఐక్యతను చాటడమే తన ఉద్దేశమని తెలిపారు. అయితే తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకుని, వాటిని అసలు సందర్భానికి భిన్నంగా ప్రచారం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన మాటల వెనుక ఎవరినీ బాధపెట్టే ఉద్దేశం లేదని మరోసారి స్పష్టం చేశారు. సంజయ్ దత్ ఇచ్చిన తాజా వివరణతో ఈ వివాదానికి తెరపడినట్లు కనిపిస్తున్నప్పటికీ.. ఆయన చేసిన వ్యాఖ్యలు మాత్రం బాలీవుడ్‌తో పాటు సామాజిక మాధ్యమాల్లో ఇంకా చర్చనీయాంశంగానే ఉన్నాయి.



కామ్రేడ్ కళ్యాణ్‌కు యు/ఏ సర్టిఫికెట్

టాలీవుడ్ టాలెంటెడ్ హీరో శ్రీవిష్ణు వరుస సినిమాలతో దూసుకెళ్తున్నారు. బాక్సాఫీస్ వద్ద అప్పుడప్పుడు ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోయినా.. ఏమాత్రం నిరాశ చెందకుండా వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ ముఖ్యంగా కామెడీ ఎంటర్‌టైనర్లతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'కామ్రేడ్ కళ్యాణ్' విడుదలకు సిద్ధమైంది. జానకీరామ్ మారెళ్ల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో శ్రీవిష్ణు సరసన మహిమా నంబియార్ కథానాయికగా నటిస్తున్నారు. రాధిక శరత్ కుమార్, సైన్ టామ్ చాకో, ఉపేంద్ర లిమాయే కీలక పాత్రల్లో కనిపించనున్నారు. స్కంద వాహన మోషన్ పిక్చర్స్, కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్లపై వెంకట కృష్ణ కర్నాటీ, సీతా కర్నాటీ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణతో పాటు అన్ని నిర్మాణ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమాను అక్టోబర్ 9న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో తాజాగా 'కామ్రేడ్ కళ్యాణ్' సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. ఈ విషయాన్ని హీరో శ్రీవిష్ణు సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. సినిమాకు సెన్సార్ బోర్డు నుంచి 'యు/ఏ' సర్టిఫికెట్ లభించినట్లు తెలిపారు. అంతేకాకుండా సినిమాలో తుపాకుల కాల్పులు ఏమీ ఉండవని, కేవలం నవ్వుల సందడే ఉంటుందని ఆసక్తికరమైన క్యాప్షన్‌తో వెల్లడించారు. వైవిధ్యమైన కామెడీతో తెరకెక్కిన ఈ చిత్రంపై ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.

కిరణ్ అబ్బవరం నుంచి డబుల్ ధమాకా

వైవిధ్యమైన కథలు, విభిన్న పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ కథానాయకుడు కిరణ్ అబ్బవరం ఇప్పుడు దర్శకుడిగానూ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రానికి ప్రస్తుతం 'కేఏ13' వర్కింగ్ టైటిల్‌గా ఉంది. ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లేను కూడా కిరణ్ అబ్బవరం స్వయంగా అందిస్తుండటం విశేషం. దేవికా భట్ కథానాయికగా నటిస్తుండగా.. శరత్ కుమార్, సాయికుమార్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. జాయ్ ఫిలింస్ పతాకంపై సుధాకర్ చాగంటి భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైన ఈ సినిమా చిత్రీకరణతో పాటు మిగిలిన నిర్మాణ కార్యక్రమాలను ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేసి క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఈ క్రమంలోనే ప్రమోషన్ కార్యక్రమాలను వేగవంతం చేసిన మేకర్స్ తాజాగా 'కేఏ13' టైటిల్ అప్‌డేట్‌పై ఆసక్తిని పెంచారు. కిరణ్ అబ్బవరానికి సంబంధించిన తాజా లుక్‌ను విడుదల చేస్తూ.. 'రేపు కలుద్దాం! మన కిరణ్ అబ్బవరం పూర్తి స్థాయి వినోదంతో రాబోతున్నారు. కేఏ13 టైటిల్ గ్లింప్స్‌తో పాటు విడుదల తేదీని రేపు ఉదయం 11:05 గంటలకు ప్రకటించనున్నాం' అంటూ వెల్లడించారు. దీంతో కిరణ్ అబ్బవరం కొత్త సినిమా టైటిల్ ఏంటి? విడుదల తేదీని ఎప్పుడు ఖరారు చేస్తారు? అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. ప్రస్తుతం చిత్ర బృందం విడుదల చేసిన తాజా లుక్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



తెలుగు సినిమా.. పాన్ వరల్డ్‌కు చేరాలి!

తెలుగు సినిమా పాన్ ఇండియా స్థాయిని దాటి పాన్ వరల్డ్ స్థాయికి చేరుకోవాలని, నిర్మాతగా తాను కోరుకునేది ఇదేనని ప్రముఖ నిర్మాత బన్నీ వాస్ అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఏకం బిజినెస్ కాన్‌క్లేవ్‌లో అతిథిగా పాల్గొన్న ఆయన సినిమా పరిశ్రమ, వ్యాపార తీరుపై తన అభిప్రాయాలను వెల్లడించారు. జీవితంలో కష్టసుఖాలు సహజంగా ఉన్నట్లే సినిమా వ్యాపారం లోనూ లాభనష్టాలు సహజమేనని, ఈ రోజు నష్టపోతే రేపు సంపాదించగలననే నమ్మకంతో ముందుకు సాగుతామని చెప్పారు. ఇతర వ్యాపారాలు కొన్నేళ్లకు విసుగు తెప్పించినా.. సినిమాకు పనిచేసే సమయంలో మాత్రం ఎప్పుడూ బోర్ అనిపించదని, ప్రతిరోజూ కొత్త సవాల్‌గా తీసుకుని పనిచేస్తామని తెలిపారు. 'ఆర్య' సినిమా పంపిణీలో విజయాన్ని అందుకున్న తర్వాత సినీ పరిశ్రమ లో తాను రాణించగలననే ఆత్మవిశ్వాసం కలిగిందని బన్నీ వాస్ గుర్తుచేసుకున్నారు. సినిమా వ్యాపారాన్ని సహేతుకంగా ఎలా నిర్వహించాలో తనకు తెలుసని, అందుకే ఇన్నేళ్లుగా పరిశ్రమలో కొనసాగుతున్నానని చెప్పారు. సినిమా అనేది ప్రజల ముందుండే వేదిక కావడంతో ప్రతి శుక్రవారం ఇక్కడ తలరాతలు మారిపోతుంటాయని, డబ్బుతో పాటు పేరు కూడా పోయే అవకాశం ఉంటుందని అన్నారు. సినిమా బాగుంటే ప్రేక్షకులు ప్రశంసిస్తారని, నచ్చకపోతే విమర్శిస్తారని పేర్కొన్నారు. దర్శకుడు తెర నుంచి ప్రేక్షకుల వరకు సినిమాను ఊహించుకుంటాడని, కానీ నిర్మాత మాత్రం ప్రేక్షకుల నుంచి తెర వైపు సినిమాను ఊహించుకోవాలని సూచించారు. నిర్మాతగా మారాలంటే ఈ లక్షణం తప్పనిసరిగా ఉండాలని బన్నీ వాస్ అన్నారు. తెలుగు సినిమా ఇక పాన్ ఇండియా పరిధికే పరిమితం కాకుండా పాన్ వరల్డ్ స్థాయికి వెళ్లాలని, నిర్మాతలుగా తాము కోరుకునేది కూడా అదే అని ఆయన స్పష్టం చేశారు.



'క్రేజీ కల్యాణం' పాట విడుదల

నరేష్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, 'రాజ్ వెడ్స్ రాంబాయి' ఫేమ్ అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'క్రేజీ కల్యాణం'. యారో సినిమాస్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్–2గా ప్యాషనేట్ ప్రొడ్యూసర్ బూసం జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి బద్రప్ప గాజుల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 30న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం తాజాగా 'అల సెంద్రవంక' పాటను హైదరాబాద్‌లోని వోక్సెన్ యూనివర్సిటీ విద్యార్థుల సందడి మధ్య ఘనంగా విడుదల చేసింది. ఈ కార్యక్రమానికి హీరో అఖిల్ ఉడ్డెమారి హాజరై తన డ్యాన్సులు, మాటలతో భారీ సంఖ్యలో తరలివచ్చిన విద్యార్థుల్లో జోష్ నింపారు. పాట విడుదల సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా స్టెప్పులు వేస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా హీరో అఖిల్ ఉడ్డెమారి మాట్లాడుతూ 'క్రేజీ కల్యాణం' చిత్రం యువతతో పాటు కుటుంబ ప్రేక్షకులను కూడా ఆకట్టుకుంటుందని తెలిపారు. విడుదలకు సిద్ధమవుతున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.

మహిళా సూపర్‌హీరోగా కృతి సనన్

విభిన్న కథలు, వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కథానాయిక కృతి సనన్.. ఇకపై మరింత సవాలుతో కూడిన పాత్రల్లో కనిపించాలనే తన మనసులోని మాటను బయటపెట్టారు. ఇప్పటివరకు రొమాన్స్, డ్రామా, కామెడీ వంటి విభిన్న జానర్లలో నటించిన ఆమె.. ఇక యాక్షన్ ప్రధాన కథలు, ప్రతినాయిక ఛాయలున్న పాత్రలతో పాటు మహిళా సూపర్‌హీరోగా తెరపై సందడి చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. తన సినీ ప్రయాణంలో ఎప్పటికప్పుడు కొత్తదనం ఉన్న పాత్రలకు ప్రాధాన్యం ఇస్తున్న కృతి సనన్.. భవిష్యత్తులో ఎలాంటి పాత్రలు చేయాలనుకుంటున్నారనే విషయంపై మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇప్పటివరకు తన కెరీర్‌లో ప్రేమకథలు, భావోద్వేగభరితమైన కథలు, కామెడీ నేపథ్యంలో సాగే సినిమాల్లో నటించి ప్రేక్షకులను అలరించానని, ఇకపై తనను తాను మరింత సవాలు చేసుకునే పాత్రల్లో కనిపించాలని ఉందని చెప్పారు. ముఖ్యంగా ఓ సూపర్ ఉమెన్ తరహా పాత్రలో నటించాలన్నది తన కల అని వెల్లడించారు. తెరపై ఇప్పటివరకు కనిపించిన సూపర్‌హీరో పాత్రల్లో ఎక్కువగా పురుషులే ఉన్నారని, అందుకే ఓ మహిళా సూపర్‌హీరోగా నటించాలన్నది తన కోరిక అని కృతి సనన్ తెలిపారు. ఆ పాత్రలో తనను చూడాలని ఉందని, అలాంటి పాత్ర దొరికితే తప్పకుండా చేస్తానని చెప్పారు. ఇక ప్రస్తుతం తాను సూపర్‌హీరో పాత్రను చేయాలని బలంగా కోరుకుంటున్నానని తెలిపారు. అలాంటి పాత్ర దొరికితే తనలోని మరో కోణాన్ని ప్రేక్షకులకు చూపించగలనని కృతి సనన్ అభిప్రాయపడ్డారు. సూపర్‌హీరో జానర్‌లో నటించడమంటే తనకు ఎంతో ఇష్టమని, ముఖ్యంగా ఆ తరహా కథల్లో యాక్షన్ సన్నివేశాలు చేసే అవకాశం ఉండటం మరింత ఆసక్తిని కలిగిస్తుందని చెప్పారు. తెరపై కేవలం అందం, గ్లామర్‌కు పరిమితం కాకుండా శారీరకంగా, నటన పరంగా సవాలు చేసే పాత్రల్లోనూ తన ప్రతిభను చూపించాలని కృతి భావిస్తున్నారు. అదే సమయంలో ప్రతినాయిక ఛాయలున్న పాత్రల్లో నటించేందుకు కూడా తాను సిద్ధంగా ఉన్నానని, ఇప్పటివరకు చేయని తరహా పాత్రలు తన ఫిల్మోగ్రఫీలో భాగం కావాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ఒకే తరహా పాత్రలకు పరిమితం కాకుండా ప్రతి సినిమాలోనూ కొత్తగా కనిపించాలన్నదే తన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.

Published And Owned By Adula Thirupathi, And Printed By Bommakanti Vinod Kumar, At Vangs Global Technologies Llp, #1-5-431/20/4, Jonnabanda, Old Alwal, Medchal Malkajgiri, Telangana - 500010. And Published From D. No.: 8-3-228/157/A/1a, Rehmath Nagar, Jawahar Nagar, Yousufguda, Hyderabad, Telangana - 500045. **Editor: Adula Thirupathi. PRGI Regd No: TGTEL/26/A6187**, Email: Prajanaava@Gmail.Com. Phone No: 99484 33277.